

# కులాలుగా విడిపోయినా బీసీలుగా ఏకమవుదాం

**బీసీల సమస్యలపై సమష్టిగా ఉద్యమిద్దాం**
**రాజకీయ పార్టీలు కాదు రాష్ట్రంలోని బీసీలంతా ఒకటే కులంగా అభివృద్ధి చెందుదాం**
**10 తీర్మానాలను ఆమోదించిన ఐక్యవేదిక**
**- జోన్ 4 బీసీ నేతల ఐక్య సమావేశంలో వక్తలు**

రాష్ట్రంలో ఉన్న 142 బీసీ కులాలు అన్నీ కలిసి నడిస్తే మనల్ని మించిన బలమైన శక్తి మరొకటి ఉండదు. ఇప్పటివరకు కులాలుగా విడిపోయి స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాలు దాటిన ఇంకా వెనుకబడిన కులాలుగానే పిలవబడుతున్నాం. రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్నాం. ఇకనైనా అంతా కలిసి బీసీల అభ్యున్నతికై పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితిల జోన్ 4 సమావేశం తెలుగుదేశం పార్టీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర అధ్యక్షతన, బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, జోనల్ కోఆర్డినేటర్ తాడి బోయిన చంద్రశేఖర్ యాదవ్, బీసీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర పర్యవేక్షణలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర, శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, ఏపీబీసీ మాజీ చైర్మన్ కృష్ణయ్య యాదవ్ పాల్గొన్నారు.

కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేసిన 30 పైగా సంక్షేమ పథకాలను రద్దుచేసి బీసీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తూట్లు పొడిచింది. రాష్ట్రంలో కులవృత్తులు చేసేవారు రోజుకి తగ్గుతున్నారని, ఆదాయం పెంచాలని గతంలో ఆదరణ పథకంతో యంత్ర పరికరాలు అందించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం చేతి వృత్తుల వారు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో ఉన్న బీసీల అందరిని ఐక్యం చేసి ముందుకు వెళ్తేనే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుంది. మనకు హక్కుగా రావాల్సిన సదుపాయాలను సమిష్టిగా పోరాడి సాధించుకుందాం.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా, అధికార పార్టీ నేతల అరాచకాలు కారణంగా వేలాదిమంది బీసీలు అన్యాయమైపోయారు. పంచాయతీల నిధులు దారిమళ్లించారు. బీసీల్లోని మత్స్యకారులను జీవో నెంబర్ 217తో ఎక్కించారు. మత్సకార సొసైటీలకు చెందాల్సిన చెరువులు రిజర్వాయర్లు నీటి వనరులను బహిరంగ వేలం వేస్తున్నారు. చేనేతలకు చెందాల్సిన రుణాలు సైతం దూరం చేశారు. బీసీల అసైన్డ్ భూమిని లాక్కున్నారు. 56 కార్పొరేషన్లు పెట్టామని చెబుతూ ఒక కార్పొరేషన్ ద్వారా కూడా పైసా రుణం వచ్చింది లేదు. చివరికి బడ్జెట్ కేటాయింపుల్లో కూడా బీసీలను దగా చేశారు. 75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్ళించారు. 26 మంది బీసీలను హత్య చేశారు. వందలాది మందిపై తప్పుడు కేసులు పెట్టారు. వేలాది మంది బీసీలపై దాడులకు పాల్పడ్డారాన్నారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర అనంతరం టిడిపి ఆవిర్భావం ముందు వరకు బీసీలు ఓట్లుగానే ఉన్నారు. ఎన్టీఆర్ తీసుకున్న చొరవతో బీసీలు



రాజకీయంగా చైతన్యం పొందారు. మనం బలహీన వర్గాలను కాదు. రెండున్నర కోట్ల ఓటర్లతో కూడిన బలమైన వర్గం. మన బీసీల్లో ఐకమత్యం లేకపోవడంతోనే రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిపోయాం. తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీలు... బీసీ అంటే తెలుగుదేశం పార్టీ. 2019 ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ నుండి బీసీలను విడదీసేందుకు ప్రయత్నించిన కొన్ని పార్టీలు వారిపై కక్ష సాధింపులకు దిగాయి.

టిడిపి హాయంలో రాష్ట్రంలోని 13 జిల్లా కేంద్రాల్లో ఒక్కోటి ఐదు కోట్ల వ్యయంతో బీసీ భవన్స్ నిర్మించాం. కమ్యూనిటీ హాల్స్ కట్టించాం. చదువుతోనే బీసీల అభ్యున్నతి సాధ్యమవుతుందని గుర్తించి 175 నియోజకవర్గాల్లో రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేశాం. అలాంటిది ప్రస్తుతం సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు స్వయం ఉపాధి రుణాలు పారిశ్రామిక రాయితీలు ఎత్తేసి చివరికి కులవృత్తులు కూడా చేసుకోలేని దుస్థితి కల్పించారు. కులాలను విడదీసి కార్పొరేషన్ లో పెట్టారు. ఏ కార్పొరేషన్ ద్వారా కూడా పైసా ప్రయోజనం లేదు. మంత్రుల్ని డమ్మీలు చేశారు. వందలాది మంది బీసీలపై దాడులు అక్రమ కేసులు హత్యలకు పాల్పడ్డారు. అయినప్పటికీ బీసీలు తలవంచలేదు. ఎదురొడ్డి నిలబడిన ప్రతి బీసీ సోదరుడికి నమస్కరిస్తున్నా. వారికి అండగా ఉంటానని తెలియజేస్తున్నాను.

ఈమధ్య అధికార పార్టీ మరింతగా దిగజారింది. ఒక వైసీపీ పెయిడ్ ఆర్టిస్టుకు పసుపు కండువా వేసి తెలుగుదేశం పార్టీ నాయకుడు పేరుతో వీడియోలు షూట్ చేసి అందులో బీసీలను కులం పేరుతో తిట్టిస్తున్నారు. ఇంతకన్నా దిగజారుడుతనం అధికార పార్టీకి ఉండదు. 142 కులాల్లోని ఏ ఒక్కరికి అన్యాయం జరిగిన కీడు జరిగినా అందరం కలిసి నిలబడదాం. మన హక్కుల్ని కాపాడుకుందాం. మన నిధుల్ని మనకోసమే ఖర్చు చేసేలా ఉద్యమిద్దాం.

పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ... 142 కులాలు రెండున్నర కోట్లు జనాభా ఉన్న బీసీలను బలహీనవర్గాలని ఇంకా అనడం బాధాకరం. ఇంతటి బలం బలగం కలిగిన బీసీల కంటే బలమైన వర్గం ఏంటి. ఏ ప్రభుత్వం ఏర్పడాలన్నా మనం అండగా ఉంటేనే. విడిపోతే బలహీన పడతాం. లోకువ అయిపోతాం. మిగిలిన కులాలు చిన్నచూపు చూస్తారని స్పృహతో నడుచుకుంటే మనల్ని ఏ శక్తి ఆపలేదు. పరిపాలనలో విధాన నిర్ణయాల్లో బీసీలు భాగస్వామ్యం అవ్వాలి. బీసీలకు సామాజిక న్యాయం జరగాలంటే, ఆర్థిక పురోగతి సాధించాలంటే బీసీలు రాజ్యాధికారం పొందాల్సిందే. బీదా రవిచంద్ర మాట్లాడుతూ.. బీసీలు సంతోషంగా ఉండాలని లక్ష్యంతో గతంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తే... ప్రస్తుతం బీసీలు సంతోషంగా ఉండడం ఏంటి అనేలా పరిపాలన రాష్ట్రంలో నెలకొంది. రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా కుల సంఘాలు ఐక్యంగా బీసీలకు అండగా ఉండాలి. మనం కలిసికట్టుగా లేనంత కాలం ఓటర్లుగానే ఉంటాం. కార్పొరేషన్లకు నిధులు లేవు. 52% జనాభా ఉన్న మనం మనలో మనం కొట్లాడుకుంటున్నాం. దాని ఫలితం ఐదు శాతం జనాభా ఉన్న వర్గాలు పాలిస్తున్నాయి. సమస్యలపై ఐక్యంగా పోరాడుదాం. కులాలు వీడి బీసీలుగా కలిసుందాం. స్వాతంత్రానికి ముందు 1931లో బీసీ జనగణన జరిగింది. వందేళ్లు కావస్తున్నా బీసీ జనగణన జరగక అన్ని రకాలుగా నష్టపోతున్నాం. సమస్య ఎవరికి వచ్చిన మనదే అనేలా బీసీలంతా ఏకమై పోరాడితే మనం అన్ని రంగాల్లో ముందుకెళ్లొచ్చు.

ఈ మేరకు నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు, ఎపిబిసి మాజీ చైర్మన్ కృష్ణయ్య యాదవ్, బీసీ సెల్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కప్పిర శ్రీనివాసులు, చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముఖ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, ఒంగోలు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు బ్రహ్మయ్య, తిరుపతిపార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం, సిపిఐ నేత సిరాజ్, ఆమ్ ఆద్మీ పార్టీ నేత నాగేశ్వరరావు, కాంగ్రెస్ నేత రావూరి బ్రహ్మయ్య, బిజెపి జిల్లా అధ్యక్షులు సురేష్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పివి వెంకటేశ్వర్లు, యాదవ సంఘం నేత ఎస్.ఎస్.యాదవ్, గౌడ సంఘం నేత మారిపోయిన జనార్ధన్ గౌడ్, చేనేత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుధవారపు బాలాజీ, రజకనేత, టీటీడీ మాజీ సూపర్ ఇంటెండెంట్ కృష్ణయ్య, నవనిర్మాణ సేవా సంఘం అధ్యక్షులు తాళ్లూరి రాము, కుమ్మర శాలివాహన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ఆదిశేషయ్య, వడ్డెర సంఘం నేత తన్నీరు కోటయ్య, ముదిరాజ్ సంఘం నేత రఘురాం, అగ్నికుల క్షత్రియ సంఘం నేత తిరువత్తూరు శివశంకర్, బీసీ ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ హజరతయ్య సహా పలువురు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు. కులాల వారీగా ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

**ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర 10 తీర్మానాలను ప్రవేశపెట్టారు.** సమగ్ర జనగణన జరగాలి. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. జనాభా దమాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలి. చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి. గత నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం మళ్లించిన బీసీ సబ్ ప్లాన్ నిధులను తిరిగి ఇవ్వాలి. బీసీ కార్పొరేషన్లకు జనాభా దమాషా ప్రకారం నిధులు కేటాయించి, స్వయం ఉపాధి కల్పించాలి. స్థానిక సంస్థల్లో కుదించిన రిజర్వేషన్లను పునరుద్ధరించి 34% రిజర్వేషన్ కల్పించాలి. ఆదరణ సహా రద్దు చేసిన 30 బీసీ పథకాలను పునరుద్ధరించాలి. విదేశీ విద్య, స్కిల్ డెవలప్మెంట్, స్టడీ సర్కిల్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి విద్యా పథకాలను పునరుద్ధరించాలి. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా బీసీలపై దాడుల నియంత్రణకు అట్రాసిటీ చట్టం తీసుకురావాలి. చట్టసభల్లో ఇప్పటివరకు ప్రాధాన్యం లభించని బీసీ కులాలన్నింటికీ రాజకీయ ప్రధాన్యం కల్పించాలి. కులవృత్తులపై ఆధారపడిన వారికి ఆదరణ లాంటి పథకాలతో యాంత్రిక పరికరాలను సబ్సిడీతో అందించాలి. వారి ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పాటు అందించాలి. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తొలిప్రాధాన్యం ఇవ్వాలి.

# లూటి చేయడానికే విశాఖలో కాపురమా: అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలో వందల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశామంటూ జగన్ రెడ్డి ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారు. నాలుగేళ్లుగా గుర్తుకురాని ఉత్తరాంధ్ర అభివృద్ధి ఇప్పుడే గుర్తుకువచ్చిందా? ఇప్పటివరకు ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంత ఖర్చు చేశారో వివరాలు బహిర్గతం చేసే దమ్ము జగన్ రెడ్డికి ఉందా? ఎన్నికల స్టంట్ కోసమే వందల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలంటూ ఊదరగొడుతున్నారు. ప్రజలెవరూ ఈ స్టంట్ లను నమ్మే పరిస్థితుల్లో లేరనే విషయాన్ని గమనించాలి.

| జగన్ రెడ్డి ప్రకటన | వాస్తవం |
|---|---|
| ఈ ఏడాది సెప్టెంబర్ నుంచే విశాఖ నుంచి పాలన | విశాఖలో అడుగుపెట్టకముందే నాలుగేళ్లలో రూ.40 వేల కోట్ల విలువైన భూములను కబ్జా చేశారు. దసపల్లా భూములు, రుషికొండ, పంచగ్రామాలు, ఎన్ సీసీ ల్యాండ్స్, చర్చి భూములు, బే పార్క్, ప్రేమ సమాజం భూములు ఆక్రమించారు. |
| | రాజధాని పేరుతో మరిన్ని విలువైన భూములు కాజేసేందుకు జగన్ రెడ్డి కుట్ర పన్నారు. ఇప్పటికే ముడుపులకు భయపడి రాష్ట్రంలో పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. కొత్తగా ఒక్క పరిశ్రమ కూడా వచ్చే పరిస్థితి లేదు. ఉత్తరాంధ్రను కొల్లగొట్టేందుకే విశాఖ రాజధాని అంటూ పూటకో తేదీ, నెల అంటూ ప్రకటనలు చేస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఊసెందుకు పాల్గొనలేదు? |
| పోర్టులు- స్కీమ్ ఫర్ స్కామ్ | ఉన్న పోర్టుల్లో వాటాలు కూడా అమ్మేసి అవినీతికి పాల్పడ్డారు. పోర్టుల పేరుతో ఇప్పటికే రూ.5 వేల కోట్లు కమీషన్ కొట్టేశారు. కమిషన్ కొట్టేశారు. కృష్ణపట్నం పోర్టులో రూ.2వేల కోట్లు కొట్టేశారు. రామాయపట్నంలో రూ.వెయ్యి కోట్ల అవినీతికి పాల్పడ్డారు. గంగవరం పోర్టును దారాదత్తం చేశారు. భోగాపురంలో 500 ఎకరాలు కాజేశారు. పేదల భూములు, గంగపుత్రుల భూములు లాక్కుంటున్నారు. |
| సాన్ నెలలో కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం | విద్యుత్ ప్లాంట్ల పేరుతో జగన్ రెడ్డి వచ్చిన తర్వాత 75 వేల ఎకరాల ఆదివాసుల భూములు కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారు. |
| | జీవో నెం.3 ద్వారా గిరిజనులకు నాశనం చేశారు. |
| నాకు సొంత మీడియా, పత్రికలు లేవు, ఎలాంటి అండా లేదు | సాక్షి మీడియా ఎవరిదో జగన్ రెడ్డి చెప్పాలి. వీరి మీడియా ద్వారా నిత్యం చంద్రబాబు, లోకేష్ పై దుష్ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ డబ్బుతోనే ఎన్నికల్లో లబ్ధ పొందారు. మీరు దోచుకున్న రూ.2లక్షల కోట్ల డబ్బుతో పాటు కిరాయి రౌడీల అండ ఉంది. మీకున్న అర్థబలం, రౌడీబలం, పొరుగు రాష్ట్ర అండ ఎవరికి తెలియదు? |
| పేదలు-పెత్తందార్ల మధ్య జరిగే ఎన్నికలు | జగన్ రెడ్డిని మించిన పెత్తందారులు ఎవరున్నారు? లోటస్ పాండ్, ఇడుపులపాయల, బెంగళూరులో వందల ఎకరాల్లో ఇళ్లు నిర్మించుకున్నారు. దేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రిగా చరిత్రకెక్కారు. రూ.2 లక్షల కోట్ల అవినీతి డబ్బుతో వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారు. పేదల్ని నిరుపేదలుగా మార్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.1,14,000 కోట్లు దారి మళ్లించి, వారికి చెందిన 20 వేల ఎకరాల అసైన్ మెంట్ భూముల్ని బలవంతంగా స్వాధీనం చేసుకున్న పేదల ద్రోహి జగన్ రెడ్డి |
| డీబీటీ-నాట్ డీబీటీ ద్వారా 2.08 లక్షల కోట్ల లబ్ధి | పేదల పేరుతో జగన్ రెడ్డి రూ.6 లక్షల కోట్ల అప్పులు చేశారు. మిగిలిన రూ.4 లక్షల కోట్లు ఏమయ్యాయి? పన్నులు, ధరల పెంపు ద్వారా వచ్చిన లక్ష కోట్లు ఏమయ్యాయి? జగన్ రెడ్డి ఇచ్చిన దాని కంటే దోచిందే ఎక్కువ. |
| మహిళలకు కోట్ల రూపాయల ఆర్థికసాయం | ఆసరా పథకం కింద డ్వాక్రా రుణమాఫీ చేస్తానంటూ మహిళలకు జగన్ రెడ్డి టోకరా పెట్టారు. డ్వాక్రా గ్రూపులకు రూ.10 లక్షల వరకూ సున్నా వడ్డీ రాయితీ ఇస్తానని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక రూ. 3 లక్షలకు కుదించారు. పొదుపు మహిళలు దశాబ్దాలుగా దాచుకున్న రూ. 2,118 కోట్ల అభయహస్తం నిధులను కాజేశారు. చేయూత కింద 45 ఏళ్లకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు పెన్షన్ ఇస్తానని మోసం చేసారు. మద్య పాన నిషేధంపై మాట తప్పి రేట్లు పెంచరంతో పాటు జే-బ్రాండ్ మద్యంతో మహిళల తాళిబొట్లు తెంచుతున్నారు. గంజాయి, డ్రగ్స్ కు యువతను బానిసలుగా మార్చి మహిళలపై అత్యాచారాలు, దాడులు పెరిగేలా చేసిన జగన్ రెడ్డి మహిళా ద్రోహి. |

ఉత్తరాంధ్ర, రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి. టెక్కలిలో దువ్వాడ శ్రీనివాసరావును ఆశీర్వదిస్తే ఎంతటి అరాచకాలకు పాల్పడుతున్నారో ప్రజలు చూస్తున్నారు. జగన్ రెడ్డి తిరిగి అధికారంలోకి వస్తే ప్రజల ఆస్తులకు, ధన, మాన, ప్రాణాలకు రక్షణ ఉండదు. టెక్కలిని అభివృద్ధి చేసిన ఘనత ఎర్రన్నాయుడు కుటుంబానిదేనన్న విషయాన్ని గమనించాలి.

## గిద్దలూరులో రైతు కూలీల సమస్యలపై చంద్రబాబు ఆరా



మండ్లపాడు గ్రామంలో పొగాకు గ్రేడింగ్ చేస్తున్న మహిళలతో మాట్లాడిన చంద్రబాబు నాయుడు రోజు కూలీ ఎంత వస్తుంది, నరేగా పనులు చేస్తున్నారా, కూలీ ఎంత ఇస్తున్నారు అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఇప్పుడు నరేగా పనులకు రూ.100 మాత్రమే ఇస్తున్నారని చెప్పిన కూలీలు, టీడీపీ ప్రభుత్వ సమయంలో నరేగా పనులకు రోజుకు రూ.250 ఇచ్చేవారు అని చెప్పిన కూలీలు, నేడు ఖర్చులు పెరిగాయని, కూలీ డబ్బు సరిపోవడం లేదని మహిళలు చెప్పారు. అధిక మద్యం ధరలు తమ కుటుంబాలకు భారంగా మారాయన్న మహిళలు, టీడీపీ వచ్చి ఉంటే ఈ కరువు ప్రాంతానికి నీరు వచ్చి ఆదాయం పెరిగేది అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.



చైతన్యరథం

# మాటల్ని వక్రీకరించి టిడిపిపై విష ప్రచారం

**టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్రఅధ్యక్షులు ఎం.ఎస్.రాజు, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టీడీపీ వాణిజ్యవిభాగం రాష్ట్ర అధ్యక్షులు డూండీ రాకేశ్**

"యువగళం పాదయాత్రలో భాగంగా టీడీపీ యువనేత నారాలోకేశ్ దళితులతో ముఖాముఖ సమావేశమైన సందర్భంలో మాట్లాడినమాటల్ని వక్రీకరించినందుకు సాక్షి యాజమాన్యం, ఉన్నదిలేనట్టు, లేనిది ఉన్నట్టు సృష్టించి దుష్ప్రచారం చేసినందుకు వైసీపీ సోషల్ మీడియా విభాగం ఆయనకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి. కడపలో చంద్రబాబుగారి పర్యటనలో కావాలనే కొందరు వైసీపీదళితనేతలు లోకేశ్‌కు వ్యతిరేకంగా దుష్ప్రచారం చేశారు. లోకేశ్ దళితుల్ని, బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించినట్టు వైసీపీసోషల్ మీడియా విభాగం ఇన్‌ఛార్జ్ సజ్జలభార్గవ్ రెడ్డి, ప్రభుత్వసలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి నిరూపిస్తే, తాము, లోకేశ్ గారు శాశ్వతంగా రాజకీయాలనుంచి తప్పుకుంటారు అని ఈ సందర్భంగా సవాల్ చేస్తున్నాను.

**దళితుల ఓట్లుతప్ప, వారి మంచిచెడూ జగన్ కు పట్టవు. ప్రజలసొమ్మును జీతంగాఇస్తూ జగన్ పెంచిపోషిస్తున్న సాక్షిమీడియా, వైసీపీ సోషల్ మీడియా లోకేశ్ కు క్షమాపణ చెప్పాల్సిందే. : శ్రీరామ్ చినబాబు**

"జగన్ ప్రభుత్వంలో దళితులకు మిగిలింది అవమానాలు, వేధింపులు, హత్యలు, అత్యాచా రాలే. దళితుల ఓట్లు తప్ప, జగన్ కు వారి మంచీచెడూ పట్టడంలేదు. యువగళం పాదయా త్రలో లోకేశ్ కువస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే సాక్షి మీడియా, వైసీపీపేటీఎం కుక్కలు విషప్రచారానికి తెరలేపాయి. ప్రజలసొమ్మును జీతంగా ఇస్తూ జగన్ పెంచి పోషిస్తున్నవైసీపీ సోషల్ మీడియా విభాగం, సాక్షి యాజమాన్యం వారంలో లోకేశ్ పై కావాలనే దుష్ప్రచారం చేశామని ఒప్పుకోవాలి. చేసిన తప్పుకు ఆయనకు బహిరంగక్షమాపణ చెప్పాలి. లేకపోతే సాక్షి కార్యాలయాలను మూసేసుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం."

**జగన్ ను ఏపీ పొమ్మంటుంటే, పిచ్చాసుపత్రి రమ్మంటోంది. లోకేశ్ కు మాట్లాడటం రాదు అన్నవాళ్లే, ఇప్పుడు ఆయనకు సమాధానంచెప్పలేక ప్యాంట్లు తడుపుకుంటున్నారు: డూండీ రాకేశ్**

"జగన్మోహన్ రెడ్డిని ఏపీ పొమ్మంటుంటే, పిచ్చాసుపత్రి రమ్మంటుంది. తనకున్న జబ్బులకు సంబంధించి వేసుకోవాల్సిన ట్యాబ్లెట్స్ కంటే జగన్ ఎక్కువ వేసుకుంటున్నట్టు ఉన్నాడు. దాంతో తనపిచ్చితో ప్రజల్ని, ప్రతిపక్షాలను వేధిస్తున్నాడు. లోకేశ్ యువగళం పాదయాత్ర సజావుగా సాగుతుంటే, జగన్ కు నిద్రపట్టడంలేదు. కడుపు ఉబ్బరం ఆపుకోలేకనే జగన్ తన కటింగ్ మాస్టర్‌కి చెప్పి వీడియోలు కట్ చేయించి వాటిని సోషల్ మీడియాలోకి వదిలాడు. సాక్షి మీడియాతో లోకేశ్ పై బురదజల్లుతున్నాడు. సాక్షిలో అన్నీఅసత్యాలే రాస్తారు. నిజాలు రాయరని గతంలో అసెంబ్లీలోనే జగన్ చెప్పాడు. అలాంటి సాక్షి విషప్రచారాన్ని ప్రజలు మాత్రం ఎలానమ్ముతారని జగన్ అనుకుంటున్నాడు. సాక్షి పత్రిక, టీవీకి ప్రజలు చరమగీతం పాడటానికి సిద్ధంగా ఉన్నారు. లోకేశ్‌పై ఇష్టానుసారం తప్పుడురాతలు రాసి, దుష్ప్రచారం చేసి, కటింగ్ వీడియోలతో కులాలు, మతాలు, ప్రాంతాలమధ్య విద్వేషాలు రాజేస్తే చూస్తూఊరుకోం. సాక్షి కార్యాలయాలను నేలమట్టం చేసేవరకు తెలుగుదేశం అనుబంధ విభాగాలు నిద్రపోవని హెచ్చరిస్తున్నాం. లోకేశ్‌కు మాట్లాడటం రాదు.. నడవటం రాదు అన్నవాళ్లే ఇప్పుడు ప్యాంట్లు తడుపుకుంటున్నారు. లోకేశ్ ఏ నియోజకవర్గంలోకి వస్తుంటే, ఆనియోజకవర్గానికి చెందిన వైసీపీఎమ్మెల్యేలు, మంత్రులు ముందే ప్రెస్ మీట్లు పెట్టి, టీడీపీయువనేతపై ఎదురుదాడికి దిగుతున్నారు. అధికారపార్టీ వారికి లోకేశ్ ను చూస్తే ఎందుకంత భయం? 4ఏళ్లల్లో జగన్ రాష్ట్రానికి, ప్రజలకు ఏంచేశాడో చెప్పగలడా? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టీడీపీపై, చంద్రబాబు గారిపై, లోకేశ్‌లపై విషప్రచారం చేయించి, జగన్ అధికారంలోకి వచ్చాడు. బాబాయ్‌ను ఏడు సందర్భాల్లో ఏడుసార్లు చంపించిన వ్యక్తి జగన్. చంద్రబాబు వివేకాను చంపిస్తే, జగన్ అధికారంలో ఉండి ఏంపీకాడు? ఎన్నాళ్లుఇంకా టీడీపీపై, చంద్రబాబు, లోకేశ్‌లపై విషప్రచారంచేసి పబ్బం గడుపుకుంటావు జగన్ రెడ్డి? లోకేశ్‌కు బహిరంగక్షమాపణ చెప్పకుంటే ఏపీలో సాక్షి కార్యాలయాలు ఎలా పనిచేస్తాయో, సదరు మీడియాలో పనిచేసే సిబ్బంది ఎలా స్వేచ్ఛగా ఉంటారో మేం చూస్తాం.

## దీన స్థితిలో ద్రావిడ విశ్వవిద్యాలయం: కంచర్ల శ్రీకాంత్



తెలుగుదేశం ప్రభుత్వం కుప్పం ప్రాంత అభివృద్ధి కోసం ద్రావిడ భాషల సంస్కృతిపై పరిశోధన కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన ద్రావిడ విశ్వవిద్యాలయం పరిస్థితులు రోజురోజుకీ దిగజారుతున్నాయి. విశ్వవిద్యాలయంలో సమర్థులైన ఆచార్యులు ఉన్నప్పటికీ ప్రస్తుత పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం వల్ల విశ్వవిద్యాలయ అభివృద్ధి పూర్తిగా కుంటు పడుతోంది. ద్రావిడ విశ్వవిద్యాలయ ఉద్యోగులకు గత మూడు నెలలుగా ఈ ప్రభుత్వం జీతాలు కూడా చెల్లించడం లేదు. ఫిబ్రవరి నెలలో కొంతమంది సీనియర్ ఆచార్యులకు మాత్రమే జీతాలు చెల్లించి జూనియర్ అధ్యాపకులకు, బోధనేతర సిబ్బందికి అలాగే పొరుగు సేవల సిబ్బందికి జీతాలు చెల్లించలేదు. 2022 - 23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు అడిషనల్ గ్రాంట్ కింద జీతాల కోసం నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం ఒక్క ద్రావిడ విశ్వవిద్యాలయానికి మాత్రమే అదనపు నిధులను మంజూరు చేయలేదు. రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 40 సంవత్సరాల రాజకీయ అనుభవజ్ఞుడు గాను తెలుగు ప్రజల హృదయాల్లో ఉన్న నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో ఉన్న ద్రావిడ విశ్వవిద్యాలయానికి నిధులు మంజూరు చేయకపోవడం ప్రభుత్వం కక్ష సాధింపులో భాగంగా వ్యూహాత్మకంగా చేస్తున్నదని తెలుగుదేశం పార్టీ భావిస్తుందన్నారు.

## ప్రజలకు మరింతా చేరువ కావాలి: నక్కా ఆనందబాబు





తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నూతనంగా వాకా శేషుబాబుని ప్రకటించారు. వాకా శేషుబాబు ఆధ్వర్యంలో భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ మరింత విస్తృతంగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు చేసి ప్రజలకు చేరువ కావాలని పిలుపునిచ్చారు. ఓటర్ బూత్

భట్టిప్రోలు గ్రామంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు భట్టిప్రోలుమండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, పోలీట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టిప్రోలు మండల

వెరిఫికేషన్ హౌస్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని భట్టిప్రోలు మండలంలో ఇంకా విస్తృతంగా చెయ్యాలి. ఆ బాధ్యతను క్లస్టరి ఇంచార్జిలు బూత్ ఇన్చార్జిలు పూర్తిగా దృష్టి సారించాలి. అలాగే ఈనెల 28వ తేదీ జరుగు బూత్, క్లస్టర్,యూనిట్ ఇన్చార్జిలు ట్రయినింగ్ లో పాల్గొనాలి.

## విదేశీ వైద్య విద్య కోసం టిడిపి ఆర్థిక సాయం



చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం, గుడుపల్లె మండలం, అలుగుమానిపల్లి గ్రామానికి చెందిన తిమ్మయ్యగారి బాలచంద్రయ్య పార్టీలో చాలా సీనియర్ నాయకులు. వివిధ హోదాలలో వీరు, వీరి కుటుంబ సభ్యులు పార్టీ కోసం పనిచేశారు. వారి కుమారుడు, కుమార్తె ఇద్దరూ వైద్యవిద్య చదివేందుకు విదేశాలకు వెళ్లారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉన్న విదేశీ విద్యా పథకం వీరికి ఎంతో ఉపయుక్తంగా ఉండేది. ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక ఆ పథకం నిలుపుదల చేయడంతో చదువు పూర్తి చేసేందుకు వీరికి ఆర్థిక కష్టాలు ఎదురయ్యాయి. ఈ విషయం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుల వారు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లగా వారి కుటుంబానికి అండగా ఉండేందుకు, వారి వైద్య విద్య పూర్తయ్యేందుకు ఆర్థిక సహాయం 3 లక్షలు చేయాలని ఆదేశించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుల వారు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ఈ రోజు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు నక్కా ఆనంద బాబు గారి చేతుల మీదుగా తిమ్మయ్యగారి బాలచంద్రయ్య గారికి నగదు అందచేశారు.

## కొనసాగుతున్న సామాజిక న్యాయ చైతన్యయాత్ర

తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు, తాడికొండ నియోజకవర్గ ఇంచార్జి తెనాలి శ్రావణ్ కుమార్ తాడికొండ మండలంలోని బేజాత్ పురం, మోతడక, నిడుముక్కల, లచ్చన్నగుడిపూడి గ్రామాలలో సామాజిక న్యాయ చైతన్య పాదయాత్ర నిర్వహించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన్ కృష్ణ పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు జగన్ మోహన్ రెడ్డికి ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజామాస్టారు, కంచర్ల శివరామయ్య, గుంటుపల్లి మధుసూదనరావు, కొత్తపల్లి కోటేశ్వరరావు, తలశిల ప్రసన్న కుమార్, యడ్ల పల్లి సాంబశివరావు తదితర నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు.





చైతన్యరథం
https://www.telugudesam.org/



బిసి సామాజికవర్గంలో ఒక కులం సమస్య మరొక కులానికి తెలీదు. అందరం ఐక్యంగా పనిచేసి, అన్ని కులాల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం. బిసి ల పై జరుగుతున్న అన్యాయాల గురించి పోరాడదాం.

- కిమిడి కళా వెంకటరావు, మాజీ మంత్రి

# ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజల్లో వ్యతిరేకతపై డోర్ టూ డోర్ సర్వే : కోళ్ల లలిత





రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతపై డోర్ టు డోర్ సర్వే చేస్తూ బ్రోచర్లను శృంగవరపు కోట నియోజకవర్గ ఇంఛార్జి శ్రీమతి కోళ్ల లలితకుమారి పంపిణీ చేశారు. శాఖ టీడీపీ పార్లమెంట్ తెలుగురైతు అధ్యక్షులు తక్కాన చినదేముడు ఆధ్వర్యంలో శృంగవరపుకోట నియోజకవర్గం పరిధిలోని కొత్తవలస మండలంలోని క్లస్టర్ కోఆర్డినేటర్ 8, యూనిట్ ఇంఛార్జ్ లు 30, బూత్ ఇంఛార్జ్ లు 172 తెలుగుదేశం పార్టీ నాయకులు సమక్షంలో ఉత్తరాపల్లి, అప్పన్నపాలెం హెచ్/ఓ దత్తి, దన్నిపేట గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి. ఈ కార్యక్రమంలో శృంగవరపు కోట నియోజకవర్గ ఇంఛార్జి శ్రీమతి కోళ్ల లలితకుమారి మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్, మండల నాయకులకు అడుగడుగు న మహిళలు హారతులిస్తూ ఘన స్వాగతం పలికుతూ నీరాజనం పలికారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ఇంటింటా ప్రచారం చేస్తూ టిడిపి సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమములో భాగంగా ఉత్తరాపల్లి, అప్పన్నపాలెం హెచ్/ఓ దత్తి, దన్నిపేట గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగన్ మోహన్ రెడ్డి పథకాల పేరుతో పేద, మధ్య తరగతి ప్రజలకు చేస్తున్న అన్యాయాలను తెలిపే బ్రోచర్‌లను ఆమె తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది.

## రక్తదాన కార్యక్రమంను జయప్రదం చేయండి : కోండ్రు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం సంద ర్భంగా గురువారం నాడు భారీ రక్తదాన కార్యక్రమం నిర్వహించాలని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీ మోహన్ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రక్తదాన కార్యక్రమం ను రాజాం చీపురుపల్లి రోడ్డులో గల నటరాజ్ కళ్యాణ మండపం లో ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించనున్నారు. రాజాం టౌన్ మరియు నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాలు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రతీ గ్రామం నుంచి తరలిరావాలని సూచించారు.

## మార్గదర్శిపై దాడులు, కేసులు జగన్ కుట్రలో భాగమే : ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయ స్వామి



ఈనాడు ద్వారా వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై గళమెత్తిన రామోజీరావుకు అవినీతి మరక అంటించడమే సీఎం జగన్ లక్ష్యమని ఎమ్మెల్యే డోల బాలా వీరాంజనేయ స్వామి ఒక పత్రిక ప్రకటనలో ఆరోపించారు. జగన్ దోపిడీ, అప్రజాస్వామ్య పాలన బయటపడుతున్నందుకే మార్గదర్శిపై కుట్ర చేస్తున్నారు. ఒక్క ఖాతాదారుడు ఫిర్యాదు చేయని మార్గదర్శిపై సోదాలు, అరెస్టుల పేరుతో హడావుడి చేయడం జగన్ రెడ్డి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. మార్గదర్శిని కుప్పకూల్చడం ద్వారా ఈనాడు ఆర్థిక మూలాలను దెబ్బతీయొచ్చన్నది జగన్ రెడ్డి దురాలోచన. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన మీడియాను ప్రమాదంలో పడేసేందుకు నాలుగేళ్లుగా జగన్ రెడ్డి చేయని ప్రయత్నం లేదు. చందాదారుల సొమ్మును మార్గదర్శి ఎక్కడా దారి మళ్లించలేదు. కేవలం తమకు వచ్చిన లాభాలనే ఇతరత్రా పెట్టుబడులకు ఉపయోగించుకున్నారు. చిట్ ఫండ్ యాక్ట్ 1982ను జగన్ అండ్ కో ఓసారి చదివితే తత్వం బోధపడుతోంది. మార్గదర్శి కేంద్ర, రాష్ట్ర చట్టాలకు కట్టుబడే ఉందని ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ చిట్ ఫండ్స్ కూడా స్పష్టం చేసినా జగన్ రెడ్డి ఎందుకు హడావుడి చేస్తున్నట్టు. మార్గదర్శిలో ఉల్లంఘన జరగలేదని, మార్గదర్శిపై ఆరోపణలు చేయడం చిట్ ఫండ్ పరిశ్రమ ప్రతిష్టను దెబ్బతీయడమేనని చెప్పినా జగన్ రెడ్డి ఇష్టానుసారం వ్యవహరించడం దేనికి సంకేతమో చెప్పాలన్నారు.

జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా మార్గదర్శిపై ఇలానే సోదాలు చేయించి చివరకు చేతులు కాల్చుకున్నాడు. జగన్ రెడ్డికి అంతకుమించిన పరాభవం తప్పదు. తమ సొమ్ము మార్గదర్శిలో భద్రమని ఖాతాదారులు పదేపదే చెబుతున్నా సీఐడీ అధికారులు వారికి ఫోన్లు చేసిన ఎందుకు వేధిస్తున్నారు? మార్గదర్శి విషయంలో సీఐడీ అధికారులు మొదట్నుంచీ పరిధి దాటి వ్యవహరిస్తున్నారు. మార్గదర్శి అంశంలో నేరం జరిగిందని చెబుతున్న జగన్ రెడ్డి ఒక్క బాధితుణ్ణీ ఎందుకు చూపించలేకపోతున్నారు? చట్టాలపై ఏమాత్రం అవగాహన లేకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తున్న జగన్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 85వ వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



85వ వార్డులో వార్డు అధ్యక్షులు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం పెదమడక గ్రామంలో ఇంటింటికి తిరగడం జరిగింది. ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుంటూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు పెంచిన ధరలు అన్ని వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జ్ గంతకోరు అప్పారావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పోయే రోజుల దగ్గర పడ్డాయని సొంత బాబాయిని హత్య చేసి కోర్టులు చుట్టూ జైలు చుట్టూ వైసిపి ప్రభుత్వం తిరుగుతున్నదని మరల ఈ జగన్మోహన్ రెడ్డి వస్తే తన మన బేధం లేకుండా హత్యలు చేస్తాడని అందువలన ప్రజలందరూ ఇకనైనా మారి తెలుగుదేశం ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు, బీసీ సెల్ అధ్యక్షులు మొల్లికోటి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలోత్సవ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం



విజయవాడ బాలోత్సవ భవన్‌లో విశాఖ ఉక్కు పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, సీపీఐ, సీపీఎం, రాష్ట్ర కార్యదర్శిలు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ,రాష్ట్ర టీఎన్‌టియూసీ అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మే 3 వ తారీఖున రాష్ట్ర వ్యాప్తంగా అందరూ కలిసి ఉదయం 9 గంటల నుంచి 11 వరకు రాస్తారోకో లు నిర్వహించాలని తీర్మానం చేయడం జరిగింది.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి. మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/

రోడ్లు కూడా వెయ్యలేని పరిస్థితిలో ఈ వైసీపీ ప్రభుత్వం ఉంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రజలకు అందజేసిన ఎన్నో సంక్షేమ పథకాలను రద్దుచేసి రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేశారు.

\- అయితాబత్తుల ఆనందరావు, మాజీ ఎమ్మెల్యే



# సమరయోధుడు,బడుగుల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న : రెడ్డి సుబ్రహ్మణ్యం



బలహీనవర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన పేదల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. స్వతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్ ఎస్ జి సి కన్వెన్షన్ ప్రాంగణమునందు గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలు వేసి రెడ్డి సుబ్రహ్మణ్యం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన ప్రతి మనిషి మరణించక తప్పదు. కొందరు మాత్రమే చిరస్థాయిగా నిలుస్తారు. అటువంటి వారు మన మధ్య భౌతికంగా లేకపోయినా మన హృదయాలలో నిలిచిన వ్యక్తులుగా వారి విగ్రహాలు పెట్టుకుని వారిని స్మరిస్తూ ఉంటాం. అటువంటి వారిలో అగ్ర గన్యులలో సర్దార్ గౌతు లచ్చన్న ఒకరుగా నిలుస్తారని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా రైతు ఉద్యమాలు నడిపిన ఉద్యమకారుడిగా, రాజకీయ నాయకుడిగా గౌతు లచ్చన్న సాగించిన ప్రయాణం ఆయన్ను మహనీయునిగా నిలబెట్టిందని సుబ్రహ్మణ్యం తెలియజేసారు. శెట్టిబలిజ ,గౌడ శ్రీశయన, యాత, ఈడిగా గీత కులవృత్తి చేసే ఐదు ఉప కులాలు సమాజంలో ఐక్యతగా ఉండా లని సమావేశాలు నిర్వహించి ఐక్యత కోసం పాటుపడిన మహనీయులు సర్దార్ గౌతులచ్చనని సుబ్రహ్మణ్యం అన్నారు.

## ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతున్న అయితాబత్తుల



గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ సమస్యకు తగిన పరిష్కారం చూపుతానని అమలాపురం నియోజవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలం అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు ఆధ్వర్యంలో ఎస్.పల్లిపాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు కొల్లు నిర్గన రావు అధ్యక్షతన "" ఇదేం కర్మ మన రాష్ట్రానికి "" అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అమలాపురం నియోజవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, అమలాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గంటి హరీష్ మాధుర్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో ఆనందరావు మాట్లాడుతూ గ్రామంలో తీవ్రంగా నీటి కొరత ఉందని, గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకును నేటి ప్రభుత్వం రద్దు చేసిందని, మరలా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే గ్రామంలో నీటి సమస్యను తీరుస్తామని మంచినీటి వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేస్తామని, గ్రామం లో ఎంతమందికైతే ఇల్లులు లేవో వారంద రికీ హౌస్ లోన్లు ఇప్పిస్తామని, పక్కాగా గృహ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సొంత బాబాయినే బలి తీసుకున్న దౌర్భాగ్యుడు జగన్ : పివిజి కుమార్



తన సొంత బాబాయినే గొడ్డలి పోటుతో చంపించి, దానిని గుండె పోటుగా సృష్టించిన దౌర్భాగ్యుడని మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పివిజి కుమార్ అన్నారు. మాడుగుల నియోజకవర్గం మాడుగుల మండలం, పొన్నవోలు గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి మరియు రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా పివిజి కుమార్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పదవి కోసం అంతేకాకుండా ఆ హత్యను నారా చంద్రబాబు నాయుడు చేశారని నారాసుర రక్త చరిత్ర అని తన సొంత మీడియా సాక్షి ద్వారా వెలువడించారు తప్పుడు ప్రచారం కూడా చేశారు అని చెప్పారు. ఆనాడు ఈ జగన్మోహన్ రెడ్డి ఒక కన్ను వేరే కన్నును పొడుచుకో గలదా అని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఒక్కొక్కటి నిజం బయటపడుతుంటే భయంతో ఢిల్లీకి పరుగులు తీస్తా ఉన్నాడని అన్నారు. ఇప్పుడు సిబిఐ అధికారులు మొన్ననే అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డిని అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్నారు అని అన్నారు. సిబిఐ అధికారులు కూడా వివేకానంద హత్య లో పాత్ర అవినాష్ రెడ్డిది కూడా ఉందని హైకోర్టుకు తేల్చి చెప్పారు. పదవి కోసం తన సొంత బాబాయిని చంపించిన జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవిలో ఉండడానికి అర్హత లేదు, అని వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని తెలుగుదేశం పార్టీ తరఫున ఇంచార్జ్ పివిజి కుమార్ డిమాండ్ చేశారు.

# దళితుల అభివృద్ధిని విస్మరించిన జగన్ : సిరిగినీడి రాజ్యలక్ష్మీ



దళితులకు రాజకీయ పదవులు కేటాయించి ఇచ్చారని దళితుల ఓట్లతో ముఖ్యమంత్రి అయిన జగన్ దళితుల అభివృద్ధిని విస్మరించి మోసం చేశారని జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు. పశ్చిమ గోదావరిజిల్లా టిడిపి అనుబంధసంస్థల అధ్యక్షులు ఐక్యంగా భీమవరం టిడిపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో రాజ్యలక్ష్మి మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ 400 రోజుల యువగళం పాదయాత్ర విజయవంతంగా నడుస్తుందని లోకేష్ కు ప్రజలలో వస్తున్న ఆదరణను తట్టుకోలేని వైసీపీ జగన్ తన పే.టీ.ఎం.టీంలతో దళితుల అభివృద్ధికి పాటు పడని జగన్ గురించి మాట్లాడితే ఆవ్యాఖ్యలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేయటం వైసిపి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్క సాయిబాబు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ హయాంలో దళిత పేదవిద్యార్థులకు అంబేద్కర్ విదేశీ విద్యాదీవెన పథకాన్ని ప్రవేశపెట్టి అనేకమంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించా రని జగన్ ఆపథకం పేరులో అంబేద్కర్ పేరు తీసివేసి జగన్ విదేశీ విద్య పథకం ద్వారా దళిత పేదవిద్యార్థులకు లబ్ధి చేకూర్చక పోగా చంద్రబాబు ప్రభుత్వ హయాంలోని 17 పథకాలను రద్దు చేశారని విమర్శించారు.

# ఉచిత ఎంసెట్ కోచింగ్ సెంటర్



పిఠాపురం నియోజకవర్గ టిడిపి కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఈ నెల 20వ తేదిన వర్మాస్ కావ్య ఫౌండేషన్ ద్వారా ఇంటర్ పూర్తి అయిన విద్యార్థులకు ఎంసెట్ ఉచిత కోచింగ్ కలదు. అనుభవజ్ఞులైన ఉపాధ్యులచే స్టడీ మెటిరియాలతో కూడిన ఉచిత శిక్షణ క్లాసులు జరుపబడును. అడ్మిషన్స్ కోసం నేరుగా అంజనా జూనియర్ కాలేజీ ప్రక్కన, రాజా తోటలో, తెలుగుదేశం పార్టీ కార్యాలయం నకు విద్యార్థులు వారు ఆదార్ కార్డు జిరాక్స్, ఇంటర్ హాల్ టికెట్ కాఫీలతో ఈ నెంబర్‌ను 08869-255555, 8978869999 సంప్రదించవలెను. ఈ కార్యక్రమంలో సకుమళ్ళ గంగాధర్ రావు, పెచేటి వీరు నాయుడు, నల్లా శ్రీనువాస్, శిక్షణ శిబిర నిర్వాహకులలోసుంకర అనిల్ చౌదరి పాల్గొన్నారు.

## భీమవరం వైసీపీ నాయకులు టిడిపిలో చేరిక



భీమవరం నియోజకవర్గం టిడిపి ఆధ్వర్యంలో బేతపూడి తాడేరు గ్రామలలో ఇదేం కర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం భీమవరం మండల టిడిపి అధ్యక్షుడు రేవు వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ హాయంలో జరిగిన అభివృద్ధిని చూసిన ప్రజలు జగన్ నియంత పాలనలో ఎటువంటి అభివృద్ధి చేయకుండా అంటిస్తున్న స్టిక్కర్లను చూసి తిట్టుకుంటున్నారని జగన్ నమ్ముకున్న వైసీపీ కార్యకర్తలు జగన్ పరిపాలనతో విసుగుచెంది తెలుగు దేశం వైపు చూస్తున్నారని రానున్నది చంద్రబాబు పరిపాలనేనని టిడిపి ప్రభుత్వాన్ని కోరుకునే వారందరినీ పార్టీలోకి స్వాగతిస్తామన్నారు. ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ఇదేంకర్మ మాకు అని గ్రామపంచాయతీ సర్పంచుల నుండి ఎమ్మెల్యేలు ఎంపీలు జగన్ ను వ్యతిరేకిస్తున్నారని వరంతా త్వరలోనే తెలుగుదేశంపార్టీలోకి వస్తారని తెలిపారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

> పల్నాడు జిల్లాలో ఒక్క అధికారి కూడా పంట నష్టాన్ని ఇప్పటివరకు అంచనా వేయ లేదు. పంట నష్టపోయిన ప్రతి ఒక్కరికీ నష్ట పరిహారం అందించాలి. రైతులకు పంట పూర్తి అయిందాక నీళ్లు ఇవ్వాలి.
>
> - కొనకళ్ళ నారాయణరావు, మాజీ ఎమ్మెల్యే



## బడుగులకు బాసటగా నిలిచిన గౌతు లచ్చన్న : కొనకళ్ళ



బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలిచిన మహనీయులు సర్దార్ గౌతు లచ్చన్నని మచిలీ పట్నం మాజీ పార్లమెంటు సభ్యులు, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న 17వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక బస్టాండ్ సెంటర్లో గల ఆయన విగ్రహా నికి బుధవారం పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ధైర్య సాహసాలు గల నాయకు డిగా పేరొందిన గౌతు లచ్చన్న బ్రిటిష్ వారిని ఎదిరించిన పోరాటయోధుడిగా పేరు గడిం చారన్నారు .ఆ సాహస ఫలితంగానే ప్రజలు ఆయనకు సర్దార్ అనే బిరుదు ఇచ్చారన్నారు. రాజకీయాల్లో విశిష్ట నాయకుడిగా ఉంటూ అనేక పదవులు అలంకరించిన ఆయన నిత్యం ప్రజల కోసమే పోరాటం చేశారన్నారు. ముఖ్యంగా ఆయన పోరాట ఫలితంగానే మండల కమిషన్ అమల్లోకి వచ్చిందన్నారు .తద్వారా స్థానిక సంస్థల్లో బడుగు బలహీన వర్గాలకు పదవులు పొందే అవకాశం దక్కిందన్నారు. అలాంటి మహనీయుడిని స్మరించుకోవడం మనందరి కర్తవ్యం కావాల న్నారు. నేటి యువత గౌతు లచ్చన్న గారి రాజకీయ విధానాన్ని ఆదర్శంగా తీసుకో వాలన్నారు. ఆయన పోరాట పటిమ , తెగిం పు, ధైర్యం .సాహసం యువతకు ఆదర్శం కావాలన్నారు. గౌత లచ్చన్న పోరాట పటిమ ను యువత అలవర్చుకోవాలన్నారు .జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ ఆయన సేవలు చిరస్మరణీయం అన్నారు. గౌతు లచ్చన్న ఒక వ్యక్తిగా కాకుండా సమాజంలో ఒక శక్తిగా ఎదిగారన్నారు. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరైగౌతు లచ్చన్న గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## తెలుగు జాతి ఆణిముత్యం గౌతు లచ్చన్న : బుద్ధప్రసాద్



అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, తెలుగు జాతి ఆణిముత్యం, స్వాతంత్ర సమరయోధులు, సర్దార్ గౌతు లచ్చన్న 17వ వర్ధంతి సందర్భంగా, ఆయన చిత్రపటానికి మండలి బుద్ధ ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి లచ్చన్న . సర్దార్ అంటే సేనాని స్వాతంత్రోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. 1978 లో గౌతు లచ్చన్న గారు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అధికార పక్ష నాయకుడిగా ఉన్నారు.. పబ్లిక్ అకౌంట్స్ చైర్మన్గా ఆ రోజుల్లో పనిచేశారు. హరిజన సేవా సంఘాలు చేపట్టి హరిజన రక్షణ యాత్రలు ప్రజలను బాగా ప్రభావితం చేశాయి. ఈ యాత్రను హరిజనులలో ఆశలు రేకెత్తించేవి. రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల విద్యాభివృద్ధి కాయినంత కృషి చేశారు. తన 21వ ఏట గాంధీజీ పిలుపుని స్వాతంత్రోద్యమంలో కి వెళ్లారు. మహాత్మా గాంధీతో ఉప్పు సత్యాగ్రహానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకటేశ్వరరావు, ఘంటసాల రాజమోహనరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో అన్నాక్యాంటీన్ మహా అన్నదాన యజ్ఞం



టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్ కి జాతీయ టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ , టిడిపి విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఆశీస్సులతో, నడుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 289 వ రోజు జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగొన్న ఎంతోమంది నిరు పేదలకు, అన్న క్యాంటీన్లో 634 మంది కడుపునిండా భోజనం చేశారు. టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇందార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నప్రసాదం ఏర్పాటుచేసినారు.



స్వాతంత్ర సమరయోధులు, పోరాటాలకు మారుపేరు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రైతు ఉద్యమకారుడు, రైతుల కోసం పాటుబడిన సర్దార్ గౌతు లచ్చన్న 17వ వర్ధంతి సందర్భంగా పెనమలూరు నియోజకవర్గ కార్యాలయం నందు నివాళి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు బోడేప్రసాద్.నాయకులు.

## పంటలు పూర్తియ్యే దాకా పొలాలకు నీళ్లు కొనసాగించాలి : బాజీ



రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పల్నాడు జిల్లాలో రైతులు దయనీయ పరిస్థితి ఎదుర్కొంటున్నారని, పంటలు పూర్తయిందాకా పొలాలకు నీరు కొనసాగించాలని, గత రెండు నెలల క్రితం అకాల వర్షాల వలన పంట నష్ట పోయిన రైతులను కనీసం పరామర్శించే అంత ఖాళీ కూడా జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులకు లేదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజి అన్నారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ సందర్భంగా బాజీ మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వమని అడిగితే కులాలు, మతాలు తెస్తున్నారని, ఇరిగేషన్ శాఖ పై కనీస అవగాహన కూడా మంత్రి అంబటి రాంబాబుకి లేకపోవడం మన రాష్ట్ర దౌర్భాగ్యం అన్నారు. పోలవరం, పట్టిసీమ ఎక్కడ ఉన్నాయో కూడా అంబటికి తెలియదని, అంబటి రాంబాబుకి నీటి పారుదల శాఖ మీద కన్నా మిగతా పనుల పై ఎక్కువగా అవగాహన ఉందని, మా పంట దెబ్బతింది ఆదుకోండి అని రైతులు అడిగితే మిమ్మల్ని పంట ఎవరు వేసుకోమన్నారని మంత్రి అంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి మన్నాన్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గంలో విస్తృత స్థాయి సమావేశం



గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) మరియు నియోజకవర్గ పరిశీలకలు సింహాద్రి కనకావారి ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించటం జరిగింది. ముందుగా సర్దార్ గౌతు లచ్చన్న వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి తదనంతరం నియోజకవర్గంలో పార్టీ తరుపున నిర్వహిం చాల్సిన కార్యక్రమాలపై చర్చించి పలు సూచనలు చేయటం జరిగింది.

## బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న



మొవ్వ మండలం కాజ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రముఖ స్వతంత్ర సమర యోధుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 17 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించన తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గం ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సెక్రెటరీ కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య) . తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ యార్లగడ్డ శ్రీనివాసరావు,మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు నిధులు,విధులు లేకుండా చేసి వారిని ఉత్సవ విగ్రహాలుగా మార్చిన వైసీపీ ప్రభుత్వం.రాష్ట్ర ప్రభుత్వం వాడుకొన్న కేంద్ర ప్రభుత్వం నిధులను వెంటనే గ్రామ పంచాయతీలకు జమ చెయ్యాలి.
- డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు

# బిసి కులగణన బ్రిటీష్ కాలం నాటి కోరిక : అబ్దుల్ అజీజ్



బిసి కుల గణన బ్రిటీష్ కాలం నాటి కోరికని, 3.5 కోట్ల మందికి ప్రతినిధులు ఇక్కడ ఉన్నారని, అందరి కలిసికట్టుగా సమిష్టిగా పనిచేసి బిసి కులగణన జరిగేలా చూడాలని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి షేక్. అబ్దుల్ అజీజ్ అన్నారు. నెల్లూరు నగరంలోని కస్తూరి దేవి గార్డెన్స్ లో బిసి ఐక్య కార్యాచరణ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. కార్యక్రమానికి వివిధ పార్టీల, బిసి సంఘాల, ఉద్యోగ సంఘాల బిసి నాయకులు హాజరయ్యారు. టిడిపి తరపున రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మాజీ మంత్రులు అయ్యణపాత్రుడు, కొల్లు రవీంద్ర లు, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్, తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నరసింహ యాదవ్, శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ బిసి సామాజిక వర్గంలో ఒక కులం సమస్య మరొక కులానికి తెలియదని, అందరం కలిసి ఐక్యంగా అన్నీ కులాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఇది రాజకీయ వేదిక కాదని, సమస్యల పరిష్కార వేదిక అని, సమస్యలను పాయింట్ వైస్ రాసి, కష్టాలు నష్టాలు మంచి చెడులు అన్నీ రాసి తమకు అందచేయాలని, వాటి పరిష్కారానికి అందరినీ సమన్వయం చేసుకుని ముందుకు సాగుతామని ఆయన తెలిపారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా లచ్చన్న వర్ధంతి కార్యక్రమం



సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం కావలి పట్టణ ట్రంకు రోడ్డులోని టిటిడి కళ్యాణ మండపం ఎదురు గా వున్న విగ్రహం వద్ద కావలి పట్టణ మరియు రూరల్ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గౌడ సంఘ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల కోసం ఏం చేయలేని చేతకాని మంత్రి : ప్రత్తిపాటి



ప్రజల కోసం ఏం చేయలేని చేతకాని మంత్రి? రచ్చబండ సభలో ప్రత్తిపాటి ధ్వజం!! చిలకలూరిపేట రూరల్ మండలంలోని, కొత్త రాజాపేట - పాత రాజాపేట గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని" నిర్వహించడం జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి, కొత్త రాజాపేట లో గల గుడి సెంటర్ మీదుగా ప్రతి ఇంటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో జరుగుతున్న అన్యా యాల గురించి, ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి గ్రామా ప్రజలకు వివరించారు. అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లైనా ఇప్పటి వరకు నియోజకవర్గానికి ఏమి చేశారో మంత్రి విడదల రజని తెలియచేయాలని కోరారు. ప్రజల కోసం ఏం చేయలేని చేత కాని మంత్రి ఇళ్ల స్థలాల పేరుతో ఎంత దోచే శారో అందరికీ తెలిసిన విషయమేఅని ప్రత్తిపాటిఅన్నారు.

## ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సదస్సు



నెల్లూరు లోని మినర్వా గ్రాండ్ హొటల్‌లో జిల్లా సర్పంచ్ సంఘం కన్వీనర్ శివకుమార్ అధ్యక్షతన సర్పంచ్‌ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షుడు వి బి రాజేంద్ర ప్రసాద్,రాష్ట్ర సర్పంచ్ ల సంఘం అధ్యక్షురాలు శ్రీమతి శ్రీలక్ష్మి, రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ నాయకులు చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, సుబ్బరామయ్య,సర్పంచ్ సంఘం నాయకులు నాగేంద్ర ప్రసాద్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి బి రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 80 శాతం మంది వైసీపీ కి చెందిన వారే సర్పంచ్‌లుగా ఉన్నప్పటికీ సీఎం జగన్ సర్పంచ్‌లకు నిధుల,విధులు లేకుండా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన ఎస్ ఎఫ్ సి నిధులు ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇచ్చిన 14,15 వ ఆర్థిక సంఘం నిధులు దాదాపు రూ.8600 కోట్లు ను రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాలకు వాడుకొని గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసింది. రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్,రాష్ట్ర సర్పంచ్ ల సంఘ ఆధ్వర్యంలో సర్పంచ్‌ల హక్కులు, విధులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేంత వరకూ దశల వారీగా పోరాటం చేయడం జరుగుతుంది అని అన్నారు. అన్ని పార్టీలకు చెందిన సర్పంచ్‌లు హాజరైన ఈ సమావేశంలో 13 తీర్మానాలను ఆమోదించడం జరిగింది.



గిద్దలూరు సమీపంలో నారా చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం పలికిన ప్రకాశం జిల్లా టీడీపీ నాయకులు



గిద్దలూరు సభా ప్రాంగణాన్ని పర్యవేక్షిస్తున్న ప్రకాశం జిల్లా ఇంచార్జ్ లు, పార్లమెంట్ ల అధ్యక్షులు, జోనల్ కోఆర్డినేటర్, పార్లమెంట్ కోఆర్డినేటర్,పార్టీ నేతలు ఉన్నారు.



ఉదయగిరి లో టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ గారి అధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్,మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు గార్లతో కలిసి పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,మాజీ జెడ్పీ ఛైర్మన్ పొన్నబోయిన చెంచలబాబు యాదవ్



గూడూరు పట్టణంలో రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని జామియా మస్జిద్ నందు ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు.



పార్లమెంటు హిందూపురం నియోజకవర్గంలో పెనుకొండ రొద్దం మండలం క్లస్టర్ అలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి కె పార్థసారథి అన్నా ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ మహాలక్ష్మి, నాయకులు ప్రభాకర్, సి శంకరప్ప, మంజునాధ, పెద్దన్న, క్రిష్టప్ప, ఆదినారాయణ అశోక్, గంగాధర్, బలరాం, పార్టీ కన్వెనర్ బాబు, టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



అమరావతిలో కాపురం పెట్టి రాజధాని రైతులను రోడ్డున పడేశారు. అమరావతిని పూర్తిగా నాశనం చేశారు. భూములిచ్చిన రైతులను క్షోభ పెట్టి, వారికి అన్యాయం చేశారు.

– వేగేశన నరేంద్ర వర్మ,బాపట్ల నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్

# మూడు చోట్ల కాపురం పెడతారా జగన్

## - ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

మూడు రాజధానులంటే మూడు చోట్ల కాపురం పెట్టడమా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ డిమాండ్ చేశారు. నేడు శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా ఈ ఏడాది సెప్టెంబర్ లో విశాఖ వచ్చి కాపురం ఉంటానని ముఖ్యమంత్రి చెప్పారు. విశాఖలో కాపురం పెట్టమని మొన్న తాడేపల్లి ప్యాలెస్ వచ్చిన సందర్భంగా పొలిటికల్ లాబీయిస్ట్ విజయ్ కుమార్ చెప్పాడా లేక విశాఖ శారదా పీఠం స్వరూపానంద ముహూర్తం పెట్టాడా?

రాయలసీమలో కాపురం పెట్టి ఇడుపులపాయలో అసైన్డ్ భూములు కొట్టేశారు. అమరావతిలో కాపురం పెట్టి రాజధాని రైతులను రోడ్డున పడేశారు. అమరావతిని పూర్తిగా నాశనం చేశారని ఆమె అన్నారు. భూములిచ్చిన రైతులను క్షోభ పెట్టారు. విశాఖ వెళ్లకముందే విజయ సాయి, వైవీ సుబ్బారెడ్డిని అక్కడికి పంపారు. రూ. 40 వేల కోట్ల విలువైన భూములు కబ్జా చేసేశారన్నారు. ఋషికొండను బోడిగుండు చేసేసి రేపు సెప్టెంబర్‌లో అక్కడ కాపురానికి వెళతారా అని ప్రశ్నించారు. వికేంద్రీకరణ అంటే మూడుచోట్ల కాపురం పెట్టడమా జగన్ రెడ్డీ? నాలుగేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం, కబ్జాలు మినహా ఏం లేదు. ఏపీకి ఏకైక రాజధాని అమరావతి అని జగన్ తన నోటి వెంటే చెప్పే రోజు దగ్గర్లోనే ఉంది. ఒక వేళ జగన్ చెప్పకపోయినా ప్రజలే చెప్పిస్తారు. ఒక హత్య-లక్ష అబద్ధాలతో కాలం గడపడం మినహా ఈ నాలుగేళ్లలో రాష్ట్రానికి జగన్ రెడ్డి చేసిందేంటి? వివేకా హత్య కేసు వెబ్ సిరీస్ ను తలపిస్తోంది. నెట్ ఫ్లెక్స్, జీ 5, ప్రైమ్ కూడా వీరి ముందు దిగదుడుపే అని ఆమె ఎద్దేవా చేశారు.

వివేకా హత్య కేసులో జగన్ అండ్ కో నటన ఆస్కార్ ను మించిపోయింది. వైఎస్ వివేకా హత్య కేసులో అన్ని వేళ్లు తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నాయ్. ముందు గుండెపోటు అన్నారు. ఆ తర్వాత గొడ్డలిపోటు అన్నారు. ఆ గొడ్డలి టీడీపీదన్నారు. బీటెక్ రవి, ఆదినారాయణ రెడ్డి హస్తం ఉందన్నారు. నారాసుర రక్తచరిత్ర పేరుతో పుస్తకాలు వదిలారు.

విపక్షంలో సీబీఐ విచారణ కావాలన్న జగన్ అధికారంలోకి రాగానే సీబీఐ విచారణ అవసరం లేదన్నారు. వివేకా హత్యలో ఆయన కూతురు సునీత హస్తం ఉందన్నారు. వివేకా రెండో భార్యే హత్య చేయించిందన్నారు. సునీల్ యాదవ్ తల్లికి, వివేకాకు సంబంధం ఉందన్నారు. వివేకా హత్య జరిగినప్పుడు ఎంపీ అవినాష్ రెడ్డి జమ్మలమడుగులో ఉన్నాడన్నారు. వివేకానంద రెడ్డి విగ్రహ ఆవిష్కరణలో ఆయన్ను పొగిడారు. ఇప్పుడేమో ఆయన్ను దుమ్మెత్తిపోస్తున్నారు. జగన్ డ్రామా కంపెనీని ఏమనాలన్నారు. ఒక కన్ను మరో కన్నును పొడుచుకుంటుందా అంటూ అసెంబ్లీలో నంగనాచి కబుర్లు చెప్పిన సీఎం జగన్ ఎందుకు భయపడున్నారు, హత్య కేసులో అన్ని వేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నాయి. జగన్ రెడ్డి అనుమతి లేకుండా హత్య సాధ్యమా అని ప్రశ్నించారు.



పిన్నమ్మ తాళి తెంచిన జగన్ రెడ్డి ఏపీ ప్రజలకు న్యాయం చేస్తాడా?చెల్లి భర్తపై హత్యానేరం మోపిన జగన్ రెడ్డి ప్రజలకు రక్షణ కల్పిస్తాడా, కుటుంబసభ్యులనే దారుణంగా మోసం చేసిన జగన్ రెడ్డి పాలనలో సామాన్యుల పరిస్థితేంటని దుయ్యబట్టారు.

హత్య చేయలేదని చెబుతున్న అవినాష రెడ్డి ఘటనాస్థలంలో రక్తపు మరకలు ఎందుకు తుడిచినట్టు ఇంత దారుణమైన అబద్ధాలు ఎవరూ మాట్లాడరు. హత్యలు చేయడమేంటి, జగన్ రెడ్డి నేరచరిత్ర చూసి ప్రజలు భయపడిపోతున్నారని, దోషులెవరో నిగ్గుతేల్చాన్సిన అవసరం ఉందని, సునీతకు న్యాయం జరుగుతుందని, కోర్టులు న్యాయం చేస్తాయని నమ్ముతున్నామన్నారు.

# నేరాలు కప్పిపుచ్చుకోవడానికి జగన్ ఢిల్లీ పర్యటనలు

## - తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత



చేసిన నేరాలు, తప్పులు కప్పిపుచ్చుకోవడానికే జగన్ ఢిల్లీపర్యటనలని, పైకేమో రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసమని కలరింగ్ ఇస్తున్నారని తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆరోపించారు. మంగళగిరిలోని జాతీయ పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ జగన్ ఎప్పుడు ఢిల్లీవెళ్లినా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, రైల్వేజోన్, ప్రత్యేకహోదా, వెనుకబడిన జిల్లాలకు నిధులు వంటి వాటిగురించి ప్రస్తావించిన పాపాన పోలేదు. గల్లీస్థాయి లో చేసిన నేరాలను కప్పిపుచ్చుకోవడానికే జగన్ ఢిల్లీపర్యటనలు చేస్తున్నాడు. పైకిమాత్రం రాష్ట్రప్రయోజనాలు, ప్రజలకోసమని కలరింగ్ ఇస్తున్నారు. వై.ఎస్. వివేకానందరెడ్డి హత్యకేసు నుంచి అవినాశ్ రెడ్డిని కాపాడటానికే ముఖ్యమంత్రి రేపు ఢిల్లీ వెళ్తున్నారు. తన మనుషుల్ని కాపాడుకోవడానికి ఆఖరికి జగన్, తనకుమార్తెలను కలవడానికి ఖరారు చేసుకున్న లండన్ పర్యటనను కూడా రద్దుచేసుకున్నాడు. జగన్ ఢిల్లీవెళ్లేది కేంద్రమంత్రులు, అక్కడిపెద్దలకు సాష్టాంగపడటానికే. సొంతచెల్లికి అన్యాయంచేసి, తప్పుచేసిన తమ్ముడిని కాపాడటానికి ప్రయత్నిస్తున్న జగన్, రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలను కాపాడతాడా అని ఆమె అన్నారు. ఢిల్లీ వెళ్లగానే జగన్ చేసే మొదటిపని అక్కడిపెద్దలకు సాష్టాంగపడటం. సాష్టాంగపడి తమ్ము డిని కాపాడి, చెల్లికి అన్యాయంచేయాలని చూస్తున్నాడు. రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలను కాపాడతాను అని ప్రగల్భాలు పలికే జగన్, తనతమ్ముడు అవినాశ్ రెడ్డికోసం బాబాయ్ కూతు రు వై.ఎస్.సునీతను ఎందుకు బలిచేస్తున్నాడు. జగన్ చేస్తున్న పాపాలకు ఆఖరికి ఐ.ఏ.ఎస్ అధికారులు కూడా బలవుతున్నారు. ఖజానాలో డబ్బులేనందునే వసతిదీవెన కార్యక్రమాన్ని వాయిదావేసుకున్నామని సీ.ఎస్.జవహర్ రెడ్డి చెప్పడం, ఈప్రభుత్వ దౌర్భాగ్యపు పనితీ రుకి నిదర్శనం. రేపు బటన్ నొక్కుతుంటే, ఖజానాలో డబ్బుఉందో లేదో చెక్ వేసుకోవాల్సిన దుస్థితిలో ఈప్రభుత్వం ఉందన్నారు. వివేకాను గొడ్డలితో చంపింది మొదలు.. కేసువిచారణను అడ్డుకునేవరకు కీలకపాత్ర పోషించినవారంతా వై.ఎస్.రెడ్లే. కర్కశంగా చంపినవారే, ఆనేరాన్ని చంద్రబాబుపైకి, టీడీపీపైకి నెట్టాలని ప్రయత్నించారు. తండ్రి తర్వాత తండ్రైన సొంతబాబాయ్ ని గొడ్డలితో అతికిరాతకంగా చంపినవారు సిగ్గులేకుం డా ఇంకా ఒకకన్నుని ఇంకోకన్ను పొడుస్తుందా అని కట్టుకథలుచెప్పారు. సాక్షిపత్రికలో నారాసుర రక్తచరిత్ర అని విషప్రచారం చేశారు. ఎవరు వివేకాను చంపారు, ఎందుకు చంపారు. ఏ రాష్ట్రప్రయోజనాలకోసం చంపారని అందరికీ అర్థమైంది. తాను ముఖ్యమంత్రి కావడానికి, అవినాశ్ రెడ్డిని ఎంపీని చేయడానికే జగన్ వివేకాను హత్యచేయించారు. ఈ వ్యవహారంలో చంపింది వై.ఎస్.రెడ్డి చనిపోయింది వై.ఎస్.రెడ్డే గుండెపోటు అనిచెప్పింది వై.ఎస్.రెడ్డే శవానికి రక్తపుమరకలు తుడిచేసింది వై.ఎస్‌రెడ్డే సీబీఐ విచారణ కావాలని కోరింది వై.ఎస్. రెడ్డే తరువాత ఆంధ్రాలో తనకున్యాయం జరగదని చెప్పింది వై.ఎస్.రెడ్డే మరలా కేసు పెట్టింది వై.ఎస్.రెడ్డే. ఇందరు వై.ఎస్.రెడ్లు కలిసి కర్కశంగా వివేకానుచంపేసి, ఆ నేరా న్ని చంద్రబాబుపైకి, టీడీపీపైకి నెట్టింది కూడా వై.ఎస్.రెడ్లే. ఇంత దారుణం చేసిన వారు ఎప్పటికైనా శిక్షింపబడక తప్పదని ఆమె హెచ్చరించారు. ఎప్పటికైనాన్యాయమే గెలుస్తుంది అనడానికి వివేకాహత్యకేసు లోజరుగుతున్న పరిణామాలే నిదర్శనం. ఇన్నిచేసినా ఎక్కడా వెరవకుండా పోరాడిన వివేకా కుమార్తె డాక్టర్ సునీతకు నిజంగా మహిళలందరి తరఫున చేతులెత్తి దండంపెడుతున్నాను. వీళ్లుచేసిన వెధవ పనుల నుంచి బయటపడానికి ప్రత్యేక విమానంలో మరో ప్రత్యేక విమానంలో మైసూర్ నుంచి విజయ్ కుమార్ అనే స్వామీజీని రప్పించి, రంగంలోకి దించారన్నారు. విజయ్ కుమార్ స్వామీజీకి అంతపవర్ ఉంటే, ఆయన ముఖ్యమంత్రి తనకుర్చీ నుంచి దిగిపోవాలని ఆశీర్వదిస్తే, ప్రజలకు మేలుచేసినవాడు అయ్యేవాడు. కొట్టు సత్యనారాయణ సీఎం సుఖంకోసం, ఆయన మంచికోసం యాగంచేయకుండా, రాష్ట్రానికిపట్టిన పీడ వదిలిపోయేందుకు యాగంచేయాలి. విజయ్ కుమార్ స్వామీజీ జగన్ కు ఆశీర్వచనం ఇవ్వడానికే వచ్చాడని వై.వీ.సుబ్బారెడ్డి చెప్పడం సిగ్గుచేటు. రాములవారి విగ్రహం తలతెగినప్పుడు జగన్ అతని భార్య మాటమాత్రం జరిగింది తప్పు అని స్పందించలేదన్నారు. జగన్ రాష్ట్రానికి నిధులు తేవడానికి, ప్రజలకు మంచి చేయడానికే నిజంగా ఢిల్లీవెళ్తే, అక్కడికి వెళ్లాక ఎవరితో ఏంమాట్లాడింది వెంటనే మీడియా వారితో చెప్పాలి. లేకపోతే జగన్ తనతమ్ముడిని రక్షించడానికే ఢిల్లీపెద్దల కాళ్లుపట్టుకోవడానికి ఢిల్లీ వెళ్లాడని భావించకతప్పదు." అని అనిత స్పష్టంచేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఉండవల్లి కొండను మాయం చేస్తున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఆళ్ల రామకృష్ణారెడ్డి మైనింగ్ మాఫియా బెదిరింపులకు భయపడకుండా పోరాడి కొండ పై జరుగుతున్న గ్రావెల్ లూటీని బయటపెట్టిన మంగళగిరి టిడిపి నాయకులని, కార్యకర్తల్ని అభినందిస్తున్నాను. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



# గౌతు లచ్చన్నను ఆదర్శంగా తీసుకోవాలి



కృష్ణా జిల్లా టీడీపీ పార్టీ కార్యాలయంలో సర్దార్ గౌతులచ్చన్న 17 వ వర్ధంతి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ గౌడ సాధికారిక కన్వీనర్లు శౌంఠి శివరాం ప్రసాద్ గౌడ్, పామర్తి కిషోర్ బాబులు లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.

కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ గౌడ సాధికారిక కన్వీనర్లు శౌంఠి శివరాం ప్రసాద్ గౌడ్, పామర్తి కిషోర్ బాబులు మాట్లాడుతూ.. చిన్న వయసులోనే స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని కొన్ని నెలల పాటు జైల్లో గడిపిన ఉద్యమకారుడు. స్వాతంత్ర సమరయోధుడు లచ్చన్న ని, సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అని పిలిపించుకున్న వ్యక్తి లచ్చన్నని. 29 సంవత్సరాల వయసులోనే ఇచ్ఛాపురం నుండి తడ వరకు 2400 కిలోమీటర్లు జమీందారీ, ఇనాం వ్యవస్థల రద్దు కోసం సుదీర్ఘ పాదయాత్ర నిర్వహించి పెను సంచలనం సృష్టించారన్నారు.

అంటరానితనంపై కత్తి ఝుళి పించిన సర్దార్ గౌతులచ్చన్న హరిజనులకు దేవాలయం ప్రవేశం, విద్యాభివృద్ధికి విశేషమైన కృషి చేశారన్నారు. ఐదుసార్లు శాసనసభ్యునిగా, ఒకసారి శాసనమండలి సభ్యునిగా సుదీర్ఘకాలం చట్టసభల్లో ప్రజా గొంతుకై ప్రాతినిధ్యం వహించారు అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల్ రెడ్డి మంత్రివర్గాలలో లచ్చన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ, కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారని, 1976లో ఒకేసారి శ్రీకాకుళం నుండి ఎంపీగా , ఎమ్మెల్యేగా గెలిచారని, ఆ సమయంలో ఆయన రాజకీయ గురువు ఆయిన ఆచార్య ఎన్జీరంగా చిత్తూరు నుండి ఎంపీగా పోటీ చేసి ఓడిపోవడంతో లచ్చన్న తన ఎంపీ పదవికి రాజీనామా చేసి ఎన్జీ రంగాని శ్రీకాకుళం నుండి ఎంపీగా గెలిపించారన్నారు. 1975లో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీని లచ్చన్న వ్యతిరేకిస్తూ చేసిన ఆందోళన ఫలితంగా 1975లో అరెస్టు చేసి 1977లో ఎమర్జెన్సీ ఉపసంహరణ అనంతరం విడుదల చేశారని అన్నారు.

లచ్చన్నకి ఆంధ్ర, నాగార్జున యూనివర్సిటీలో గౌరవ డాక్టరేట్లు ప్రధానం చేశారని, బీసీల అభివృద్ధి కోసం వృత్తిపరంగా రాష్ట్రంలో గౌడ, ఈడిగా, శెట్టిబలిజ, శ్రీశైనా, యాతా కులస్తులందరినీ కలిపి ఒకే గౌడ కులంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం నుండి జీవోను తీసుకువచ్చి ఐక్యత చాటారన్నారు. లచ్చన్న గారి ఆదర్శలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ బీసీలకు ప్రాధాన్యత కల్పించడం, వారి కుమారుడు శివాజీ, మనమరాలు శిరీషలకు తెలుగుదేశం పార్టీలో శాసనసభ్యులుగా, పార్టీ పదవులు ఇచ్చి గౌరవించారన్నారు.

లచ్చన్నని ఆదర్శంగా తీసుకుని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నడుచుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, నాయకులు పరిసిపోగు రాజేష్, వాకా వెంకటేశ్వరరావు గౌడ్, కోడూరు ఆంజనేయ వాసు, దేవరపల్లి ఆంజనేయులు, ఉప్పిడి రాము, కత్తుల మణికంఠ, జన్ను నాగరాజు, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, శౌంఠి నాంచారయ్య వీరంకి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును సన్మానించిన చాపాడు టిడిపి నాయకులు



కడప జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి, చాపాడు మండల మాజీ అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు పల్లి రవి శంకర్ రెడ్డి బద్వేల్‌లో జరిగిన కార్యకర్తల విస్తృతస్థాయి స్థాయి సమావేశానికి హాజరైన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని కలసి సన్మానించారు. మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాల గురించి, మండలంలో కార్యకర్తల పనితీరు గురించి ఆయనకు వివరించారు.

## టిడిపి నాయకులను అభినందించిన చంద్రబాబు



శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు తెలుగుదేశం పార్టీ జోన్ 5 సమీక్ష సమావేశంలో బుధవారం పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జోన్ 5 లో 35 నియోజకవర్గాలలో టాఫ్ 10 మండల కన్వీనర్‌ల పనితీరులో శింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండల కన్వీనర్ రంగనాయుకులు ( పాండు ) టాప్ 10 క్లస్టర్ ఇంచార్జ్ 1గా శ్రీనివాసులు నిలిచినందుకు అభినందనలు తెలియజేశారు.

గార్లదిన్నె మండల తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో బిటీడీపి శింగనమల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ గౌడ్, తెలుగు యువత మండల అధ్యక్షులు శ్రీనాథ్ నాయుడు, ఐ టిడిపి మండల అధ్యక్షులు మదమంచి శ్రీధర్ నాయుడు, క్లస్టర్ 2 ఇంచార్జ్ అంజి, యూనిట్ ఇంఛార్జ్ లు వెంకరాముడు, వెంకటేష్, అశోక్ కుమార్, హనుమాన్ నాయక్, రామ్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుర్రం శీనా, కనుంపల్లి నల్లప్ప, తుర్పింటి నరేష్ , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల ద్రోహి జగన్మోహన్ రెడ్డి



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడి జన్మదినాన్ని పురస్కరించుకుని గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని వేలాది మంది ముస్లిం సోదరులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహన కృష్ణ ఇఫ్తార్ విందు ఇచ్చారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడి జన్మదినానికి ఒకరోజు ముందుగానే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు మన్నవ మోహనకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందుతో పాటు అధినేత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... ఉపవాసదీక్షలో పాల్గొన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నానని, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం, ఆంధ్ర రాష్ట్ర భవిత కోసం, 73 ఏళ్ళ వయస్సులో అలు పెరుగని కృషి చేస్తు నిత్య శ్రామికుడు భావితరాల భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతున్న చంద్రబాబు నాయుడుని ఆ అల్లా చల్లగా చూడాలని ప్రార్థించామన్నారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి మంచి జరగాలని మోహన కృష్ణ ఆకాంక్షించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక టీడీపీ అమలు చేసిన పథకాలు రద్దు చేయడమే కాకుండా, మైనారిటీలను జగన్ రెడ్డి నమ్మించి మోసం చేసారని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలవడం ఖాయమని మైనార్టీల అభివృద్ధికి మరింత కృషి చేస్తామని మన్నవ మోహనకృష్ణ స్పష్టం చేశారు. ఇఫ్తార్ విందును స్వీకరించిన ముస్లిం సోదరులకు మన్నవ మోహన కృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కన్న తల్లి పట్ల సీఎం జగన్ కర్కశ వైఖరి

- పంచుమర్తి అనురాధ -

కన్న తల్లి పట్ల సీఎం జగన్ కర్కశంగా వ్యవహరిస్తున్నారు. తల్లి విజయమ్మకు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పటానికి జగన్‌కి సాయంత్రం 6 గంటల వరకు పట్టిందా అని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విమర్శించారు.

వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుల్ని కాపాడేందుకు ఢిల్లీ వెళ్లడానికి జగన్ రెడ్డికి సమయం ఉంది కానీ, తల్లికి పుట్టినరోజు శు భాకాంక్షలు చెప్పటానికి తీరిక లేదా? విజయమ్మను మొదట పార్టీ గౌరవాధ్యక్షురాలు పదవి నుంచి తొలిగించారు, తర్వాత ఇంటి నుంచి గెంటేశారు. తల్లిని, చెల్లిని స్వార్థప్రయోజనాలకు వాడుకుని వదిలేసిన జగన్‌కి రాష్ట్ర ప్రజలు ఓ లెక్కా, రాష్ట్ర ప్రజలు ఇప్పటికైనా జగన్ రెడ్డి ఎంత స్వార్థపరుడో గమనించాలని అన్నారు.



## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి విశేష స్పందన

పునర్ నియోజకవర్గం సోమల మండలం అన్నెమ్మగారిపల్లిలో బుధవారం మండల టీడీపీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ కరపత్రాలు పంచి పెట్టారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## ఈ హామీ అయినా నెరవేరేనా?

ఉత్తరాంధ్ర మత్స్యకారులు దశాబ్దాలుగా అనేక కష్టనష్టాలు ఎదుర్కొంటున్నారు. వారి వె తలు తీరే మార్గం మాత్రం కనిపించడం లేదు. ఇక్కడ వేట గిట్టుబాటు గాక మూతి మీద మీసం మొలవక ముందే మత్స్యకార యువకులు వలసల వలలో చిక్కుకుంటున్నారు. పొట్టకూటికోసం పశ్చిమ బెంగాల్, ఒడిశా, కేరళ, తమిళనాడు, కర్ణాటక, గోవా, మహారాష్ట్ర, గుజరాత్ తీర ప్రాంతాలకు వలస వెళుతుంటారు. దేశంలోనే గుజరాత్ తర్వాత అత్యంత పొడవైన తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్. అందులోనూ శ్రీకాకుళం జిల్లాకి 190 కిలోమీటర్ల పొడవైన సముద్ర తీరం ఉంది. ఈ జిల్లాలో 154 గ్రామాల్లో చేపలు వేటతో ఉపాధి పొందుతున్న మత్స్యకారులు 60 వేల మంది వరకు ఉంటారు. మంచినీళ్లలో జెట్టీలు కట్టిస్తామని హామీలున్నా 2019 అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఏకంగా మంచినీళ్లల్లో జట్టీలు కాదు ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తామని. బుడగట్లపాలెం వద్ద ఇంకొక ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తామని అరచేతిలో వైకుంఠం చూపించింది. విజయనగరం, విశాఖపట్నం, భీమిలితో పాటు రాజయ్యపేట వద్ద ఫ్లోటింగ్ జె ట్టీ నిర్మాణం చేపడుతున్నామని జగన్ సర్కార్ మాట్లాడడమే గాని పనులు ముందుకు సాగుతున్నట్టు ఎక్కడ కనిపించడం లేదు. రాష్ట్రంలోని తీర ప్రాంతంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక జట్టితో పాటు తొమ్మిది హార్బర్ల నిర్మిస్తామని, వీటి పనులు ప్రారంభించడానికి జగన్ గ్రీన్ సిగ్నల్ సీఎం జగన్ ఇచ్చారని చెబుతూ కూడా కాలయాపన చేయటం వైసిపి సర్కార్ కే చెల్లింది. ఇప్పటివరకు ఒక జట్టీ రాలేదు మట్టీ రాలేదు. మత్స్యకారుల జీవితాలతో రాజకీయాలు చేయటం వైసీపీ సర్కార్ మానుకుంటే వారి జీవితాలు బాగుపడతాయి. లేదంటే చివర్లో నష్ట పోయేది తమ పార్టీయేనన్న విషయం వైసిపి గ్రహిస్తే బాగుంటుంది. వినాయక చవితి తర్వాత ఉత్తరాంధ్ర మత్స్యకారులు చేపల వేట కు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తారు. సుమారు 8 నెలల పాటు అక్కడే ఉండి వేట సాగిస్తారు. చేపలు పిల్లలు పెట్టే సమయంలో చేపల వేటపై కేంద్రం నిషేధం విధిస్తుంది కాబట్టి ఏప్రిల్లో మత్స్యకారులు సొంత ఊళ్లకు చేరుకుంటారు. ఈ నిషేధ సమయంలో వైఎస్ఆర్ మత్స్యకార భరోసా కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేలు ఆర్థిక సాయం అందిస్తోంది. ఈ పదివేలతో రెండు మూడు నెలలు వారి కుటుంబాలు గడవలేని పరిస్థితి. పరిస్థితి ఇలా ఉంటే ఇతర పథకాలు పొందుతున్న వారికి భరోసా పథకం అమలులో ఆంక్షల పేరుతో లబ్ధిదారుల సంఖ్యను ప్రభుత్వం తగ్గించుకుంటూ వస్తోంది. ముఖ్యమంత్రి జగన్ సహా మంత్రులు, అధికారపక్ష నాయకులు అంతా ఉత్తరాంధ్ర మత్స్యకార గ్రామాలలో తిరిగితే వారి సమస్యలు తెలుస్తాయి. వారిని ఏప్రిల్ ఫూల్ చేస్తున్న వైసిపి ప్రభుత్వం ఆత్మసాక్షిగా ఆలోచించి మత్స్యకార బిడ్డలను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. జగన్ పాలనలో రాష్ట్రంలో ఏ వర్గం వారు కూడా సుఖంగా లేరన్నది వాస్తవం వారిని పట్టించుకునే తీరిక కూడా సర్కార్ కు ఏమాత్రం దొరకడం లేదు. వీటన్నిటి ఫలితాలను వచ్చే ఎన్నికలలో అనుభవించాల్సి వస్తుందన్న విషయం వైసిపి సర్కార్ గ్రహిస్తే ప్రజలు బాగుంటుంది.

# లోకేష్ వేసే ప్రతి అడుగు ప్రజా పీడన విముక్తికి అంకుశం

తెలుగుదేశం పార్టీ యువనాయకుడు.జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర తెలుగుదేశానికి వెలుగు కిరణం. కాలంలోనూ,దూరంలోనూ అపూర్వ రీతిలో సుదీర్ఘ పాదయాత్ర చేస్తున్న చరిత్ర లోకేష్ ది. పార్టీ బలోపేతానికి తనకర్తవ్యాన్ని తన భుజస్కందాల మీద వేసుకొని తన నాయకత్వ లక్షణాలు నిరూపించు కొంటున్నారు.

పాదయాత్రకు జగన్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా.ఎన్ని కేసులు పెట్టినా లోకేష్ అదరలేదు. బెదరలేదు. కార్యసాధకుడికి కష్టం ఒక అవకాశం. లోకేష్ వేస్తున్న ప్రతి అడుగు ప్రజాపీడన విముక్తికి అంకుశం కాగలదు. లోకేష్ పాదయాత్రకు అడుగడుగునా అన్ని వర్గాల నుండి అపూర్వ ఆదరణ లభిస్తుంది.తనను కలిసేందుకు వస్తున్న ప్రజలకు అత్యంత సన్నిహితంగా కలిసి నడవడం. ఆప్యాయంగా పలకరించడం. వారి సమస్యలు వినడం అధికారంలోకి రాగానే పరిష్కారం చేస్తామంటూ భరోసా ఇస్తున్నారు. అట్లాగే ఏది మంచి. ఏది చెడు అనే అంశాలను ప్రజలకు వివరించి వారిని ఆలోచింప చేసే ప్రయత్నం చేస్తున్నారు. లోకేష్ అనేక విషయాల పై అవగాహనతో మాట్లాడుతున్నారు.జనం మధ్య ఆత్మీయంగా మెలుగుతూ తనను తాను ప్రజానాయకుడిగా నిరూపించుకోన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్దతను,అవినీతిని కడిగి పారేస్తున్నారు. కొత్తగా రాజకేయాల్లోకి వచ్చి మాట్లాడేటప్పుడు ఎవరికైనా తడబాటు సహజం.కానీ నేడు లోకేష్ ఒక పరిపక్వత కలిగి, కష్టాన్ని ఓర్చుకో గలిగిన శక్తీ వంతమైన నాయకుడిగా, తనను తాను కార్యసాధకుడిగా నిరూపించుకొన్నారు పాదయాత్ర ద్వారా. లోకేష్ ను వైసిపి నాయకులు అనేకమైన వెక్కిరింతలతో హేళన చేశారు. పప్పు వంటి పదాలతో గేలి చేశారు. ఆయన వ్యక్తిత్వాన్ని, సమర్ధతని దెబ్బతీయ్యడానికి సామాజిక మాధ్యమాలలోనూ సకల ప్రయత్నాలు చేశారు.నేడు లోకేష్ అనేక అంశాలపై అవగాహనతో ఆచరణాత్మకంగా మాట్లాతుండటంతో నాడు విమర్శించిన వారంతా నేడు లోకేష్ సమర్ధతను.పరిపక్వతను చూసి నోరెళ్ల బెడుతున్నారు. జనంతో సంబంధం పెట్టుకోవడం ద్వారా రాజకీయ, సామాజిక లక్ష్యాలు నిర్ధేశించుకొని చిత్తశుద్ధితో ప్రయత్నించిన వారెవరూ రాజకీయాల్లో విఫలం కాలేదు.జనంతో అత్యంత సన్నిహితంగా మెలిగే పాదయాత్ర లోకేష్ చెపట్టడంతో ఇప్పటికే ప్రతిష్ఠ దిగజారిన అధికారపక్షానికి తమకున్న జనామోదం మరింత క్షీణిస్తుందన్న కలవరం మొదలు అయింది. లోకేష్ పాదయాత్ర అధికార పక్షానికి మింగుడు పడటం లేదు.రానున్న సార్వత్రిక ఎన్నికలు జరిగే సమయానికి లోకేష్ ప్రభంజనం మరింత పెరిగితే తమ పరిస్థితి ఏమిటని వైసిపి నాయకుల గుండెల్లో గుబులు మొదలయింది. పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు.పార్టీ కార్యకర్తల్లో భరోసా నింపెందుకు యువగళం పాదయాత్ర ఎంతో దోహదం చేస్తుంది. పాదయాత్రకు పల్లెలు కదులు తున్నాయి. పట్టణాలు తరలుతున్నాయి. పాదయాత్రలో ప్రభుత్వ వైఫల్యాలు. అవినీతి, అసమర్థత, వ్యవసాయ సంక్షోభం,రైతు ఆత్మహత్యలు, పెంచిన విద్యుత్తు చార్జీలు, పడకేసిన పారిశ్రామిక రంగం,పెరిగిన నిత్యావసర ధరలు,రాష్ట్రంలో ఏ విధంగా ప్రజా సంపద దోపిడీ చేస్తున్న విధానాన్ని ప్రజల కళ్ళకు కట్టినట్లు వివరిస్తున్నారు.

లోకేష్ తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనను,వైసిపి పరిపాలన కంపేరు చేస్తూ ప్రజలను ఆలోచించమని ప్రజలను కోరుతున్నారు. నాలుగేళ్లుగా ప్రజల బాధలు వర్ణనాతీతం నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలకు అదుపులేదు. పన్నులు భారంతో పేదలు సామాన్యులు,మధ్యతరగతి వారు బతక లేని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. పాదయాత్రలో రైతు సమస్యలు తెలుసుకోవడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, కూలీలు, కమ్మరి, కుమ్మరి ,కంసాలి వంటి చేతి వృత్తులు వారిని బీసీలను, రైతులను, మహిళలను, విద్యార్థులు, నిరుద్యోగులు, వీరందరి సమస్యల పరిష్కారానికి, స్వావలంభనకు వివిధ వర్గాల అభ్యున్నతి కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం, తెలుగుదేశం పార్టీని తిరిగి గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు లోకేష్ పాదయాత్ర ద్వారా ఆయన జనంలోకి వెళ్లడంతో వైసిపి నాయకులు వణికి పోతున్నారంటే,తెలుగుదేశానికి ఆంధ్రప్రదేశ్‌లో ఎంత సానుకూల పరిస్థితి ఉన్నదో అర్థం అవుతున్నది. దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత తెలుగుదేశం నాయకులు అందరి పై వుంది. తెలుగుదేశం పార్టీ నిరంతరాయంగా కొనసాగుతుందన్న భరోసాగా యువగళం పాదయాత్ర అనేక ప్రతికూల అంశాలకు విరుగుడుగా పనిచేస్తుంది అనడంలో సందేహం లేదు. పాదయాత్రలో ప్రభుత్వానికి లోకేష్ విసురుతున్న సవాళ్లకు,సెల్ఫీ ఛాలెంజ్ లకు ప్రభుత్వం వద్ద సమాధానం లేదు.

గత తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమంపై బహిరంగ చర్చకు రావాలని లోకేష్ విసిరిన సవాల్ ను ప్రభుత్వం సవీకరించలేక పోయింది . అంతేకాదు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పరిశ్రమలు వద్ద లోకేష్ విసురుతున్న సెల్ఫీ ఛాలెంజ్ లకు కూడా ప్రభుత్వం నుండి సమాధానం లేదు.

యువగళం పాదయాత్ర సాగనీకుండా అధికార పార్టీ వైసిపి అడుగడుగునా అడ్డంకులు కల్పించినా, ఒక సెక్షన్ అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని అడుగడుగనా అడ్డుకోవాలని చూసినా, యువత, మహిళలు, రైతులు, కార్మికులు, బిసి, ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీ ప్రజలంతా సంఘటితమై యువగళం పాదయాత్రకు రక్షణ గానిలిచి ముందుకు నడిపిస్తున్నారు. యువగళం పాదయాత్ర రోజు,రోజుకు జన సముద్రంగా మారుతుంది . జనవరి 27 న చిత్తూరు జిల్లా కుప్పంలో ప్రారంభమైన యువగళం పాద యాత్ర 74 రోజులు అవుతుంది.1000 కిలోమీటర్లు పూర్తి కావస్తుంది. పాదయాత్రలోయువత మొదటి నుంచి కదం తొక్కుతోంది. యువతకే ఈ యాత్ర పరిమితం కాకుండా, రైతులు, మహిళలు, కార్మికులు, బిసి, ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీలు అన్నివర్గాల ప్రజానీకం ఉత్సాహంగా పరుగులు తీస్తున్నారు. ఉదయాన్నే యాత్ర ఆరంభంలో అందరితో సెల్ఫీలు ఒక ఉత్తేరకమైతే, యువగళంలో లోకేశ్ తో గొంతు కలిపేందుకు, ఆయన అడుగుల్లో అడుగేసేందుకు ఆయా వర్గాల ఉత్సాహం ప్రత్యక్షంగా చూడాల్సిందే తప్ప వర్ణించ జాలము. కాళ్లకు బొబ్బలెక్కినా ,మండు టెండలోను లోకేశ్ స్పీడ్ అందుకునేందుకు టీడీపి నాయకులు, కార్యకర్తలు పరుగులు తీయాల్సిన పరిస్థితి. కేసులు పెట్టినా, సభలు జరగకుండా అడ్డుకున్నా, చివరికి ఎత్తు స్టూల్ కూడా లాక్కుని, ప్రజలను కలవనీయకుండా, వారిని పలకరించనీయ కుండా, ప్రసంగించనీయ కుండా అడ్డుకున్నా మొక్కవోని ధైర్యంతో చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో నారా లోకేశ్ యువగళం యాత్రను ముందుకు నడిపిస్తున్నారు.

అంబేద్కర్ రాజ్యాంగాన్ని చేతపట్టుకుని, పాదయాత్ర తన హక్కంటూ, సమావేశమయ్యే హక్కు బాబాసాహెబ్ తనకిచ్చారని చెబుతూ, రాజ్యాంగంలోని ఆర్టికల్స్ ను అనర్గళంగా వల్లెవేస్తూ ముందుకు దూసుకుపోతున్న లోకేశ్ ను చూసి అడ్డుకోవాలని చూసినవాళ్లే ముక్కున వేలేసుకుని విస్తుపోయేలా చేస్తోంది.



నీరుకొండ ప్రసాద్

# ప్రజావాణి

# చైతన్యరథం

https://www.telugudesam.org/



ఉత్తరాంధ్ర నుంచి ఎగసిపడ్డ రాజకీయ కెరటం ఆయన... జీవితాంతం బలహీనవర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన పేదల ఆశాజ్యోతి ఆయన.. దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న. - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

## క్వారీ అక్రమాలను నిరూపిస్తాం.. నువ్వు సిద్ధమా ఆళ్ల రామకృష్ణారెడ్డి

**గుంటూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి పోతినేని శ్రీనివాసరావు**



ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మాటల్లో ఒక్కటీ నిజం లేదని, ఆయన మాటలు వింటే ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు విమర్శించారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి 9 ఏళ్లలో మంగళగిరి నియోజకవర్గానికి చేసిందేమి లేదని మండిపడ్డారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని ఎం.ఎస్.ఎస్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉండవల్లి క్వారీకి అసలు పర్మిషన్ ఉందా? ఉంటే ఎన్ని ఎకరాలకు పర్మిషన్ తీసుకున్నారు. ఎన్ని ఎకరాలు తవ్వేరు? ఏవరి పేరు మీద పర్మిషన్ ఇచ్చారు? ఇప్పటి వరకు ఎంత గ్రావెల్ ను తవ్వేరని ప్రశ్నించారు. ఈ విధంగా అడ్డగోలుగా గ్రావెల్ ను తవ్వేస్తూ వందల కోట్ల ప్రభుత్వ సొమ్మును ఆళ్ల రామకృష్ణారెడ్డి తన జేబులో వేసుకున్నాడు. ఎటువంటి భయం లేకుండా ధనార్జనే ధ్యేయంగా చెలరేగిపోతున్నట్లు పేర్కొన్నారు. క్వారీలో ఉన్న లారీలు, పొక్లెయిన్స్ ఎవరివి అని ప్రశ్నించారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి నిజాయితీపరుడో.. అవినీతిపరుడో క్వారీ వద్దనే తెల్చుకుందామని ఆయనకు సవాల్ విసిరారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి క్వారీ అక్రమ తవ్వకాలపై ఎక్కడైనా చర్చకు సిద్ధమన్నారు.

**క్వారీ వద్ద ఆందోళన చేపట్టడంపై టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్యకు బెదిరింపులు**

క్వారీ వద్ద ఆందోళన చేపట్టడంపై టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్యకు బెదిరింపు కాల్ వచ్చినట్లు మీడియా ముఖంగా వెల్లడించారు. దుగ్గిరాల నుంచి 9479999899 అనే ఫోన్ నెంబర్ తో వీరయ్య అనే వ్యక్తి నుంచి రాత్రి 9.54 నిమిషాలకు బెదిరింపు కాల్ వచ్చినట్లు నందం అబద్దయ్య చెప్పారు. మీరు, మీ పోతినేని శ్రీనివాసరావు దుగ్గిరాల మండలం ఏ విధంగా వస్తారో చూస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు వెల్లడించారు. మంగళగిరి నియోజకవర్గానికి ఆళ్ల రామకృష్ణారెడ్డి వచ్చిన తర్వాతనే నియోజకవర్గంలో బెదిరింపులు, అరాచకాలు ఎక్కువయ్యాయన్నారు. గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి కోసం తవ్వకాలు జరుపుతున్నట్లు ఆర్కే చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఆర్కే నటనకు, ఆయన నిన్న ఇచ్చిన స్టేట్ మెంట్ కి అద్దం పడుతుంది. కొండను తవ్వాలంటే కొన్ని షరతులు ఉంటాయి. కానీ ఆర్కే ఎటువంటి నిబంధనలు పాటించకుండా తవ్వేస్తున్నారన్నారు. ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు నందం అబద్దయ్యపై బెదిరింపు చర్యలకు పాల్పడడం పట్ల పలువురు బీసీ నాయకులు, బీసీ సంఘాలు ఆళ్ల రామకృష్ణారెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## టీడీపీ ముఖ్యనేతలతో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమావేశం



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినమైన 20 వ తేదీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించి టీడీపీ ముఖ్య నేతలతో రూరల్స్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. బీసీ రౌండ్ టేబుల్ సమావేశంతో పాటు రక్తదాన శిబిరంను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లతో పాటు ప్రతి ఒక్కరిని ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలని సూచించారు. రూరల్ నియోజకవర్గానికి సంబంధించిన పలువురు టిడిపి నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు అదేపల్లి వారి సత్రంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను పాలకొల్లు అద్దేపల్లి వారి సత్రంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. బలహీనవర్గాలకు టిఫిన్, కూరగాయల బండ్లు ఉచితంగా పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్ నుండి నరసాపురం సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు సామాజిక చైతన్య పాదయాత్ర నిర్వహిస్తామని, సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే వెల్లడించారు. జగన్ ముఖ్యమంత్రి నాలుగేళ్ల కాలంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిర్వీర్యం, దళితులకు సంబంధించి 27 స్కీమ్‌లను రద్దు చేయడం, బీసీ రిజర్వేషన్ 34 నుంచి 24 శాతానికి తగ్గించిన రిజర్వేషన్ గురించి, బీసీ సబ్‌ప్లాన్, ఆది కులవృత్తులు, బీసీ ఆదరణ పథకాలు నిర్వీర్యం చేయడం, బీసీల మీద దాడులు, హత్యలు జరుగుతున్న ప్రభుత్వం నుంచి సరైన చర్యలు లేనటువంటి పరిస్థితులు ఇలా అనేక సమస్యలపై వినతి పత్రం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అనేక మంది టిడిపి పెద్దలు పాల్గొనున్నారు. కావున ఈ కార్యక్రమాన్ని టిడిపి కార్యకర్తలు, నేతలు జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.

## గౌతు లచ్చన్న జీవితం స్ఫూర్తిదాయకం



భూసామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా రైతు ఉద్యమం నడిపిన పోరాట యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న మాజీ మంత్రి ఆనంద్ బాబు కొనియాడారు. బుధవారం గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా పలువురు బీసీ నేతలు పాల్గొని గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అని పిలిపించుకునే ఏకైక నాయకుడు గౌతు లచ్చన్న అని పేర్కొన్నారు.

## 30 కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేసిన టీడీపీ నేత



పశ్చిమగోదావరి జిల్లా బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరం గ్రామంలో రంజాన్ పండుగ పురస్కరించుకుని మసీద్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు రంజాన్ తోఫాను అందజేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ బాజి (ప్రెసిడెంట్) రసూల్, నాగు, సయ్యద్ బాజి, ఇమ్రాన్, నాగూర్, బారిమ, గ్రామ పార్టీ అధ్యక్షులు చిలకమూడి సుధాకర్, గన్నిన సూర్యచంద్రరావు, పసుమర్తి భీమేశ్వరరావు, బొబ్బర ఎలీషా, బి ధనంజయ రాజు, పూసులురి అచ్యుతారావు, పిచుకుల సత్యనారాయణ, గద్దె దుర్గాప్రసాద్, బొబ్బర సందీప్, తుంపాటి దుర్గారావు, గద్దె దుర్గారావు, పూసులూరి సర్వరాయుడు, పూసులూరి శ్రీనివాసరావు, చింతలాడ పెద్దబ్బాయి, కుంజం బుచ్చిరాజు, తాతి రంగారావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను జయప్రదం చేద్దాం



స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాత, నవ్యాంధ్రప్రదేశ్ సృష్టికర్త, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా రైల్వే కోడూరు పట్టణం నందు నియోజకవర్గ ఇంచార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు నాయకత్వంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు రైల్వే కోడూరు టిడిపి మండల అధ్యక్షులు కొమ్మా శివ తెలిపారు. గురువారం ఉదయం 8 గంటలకు చంద్రబాబు నాయుడు పేరు మీద వెంకటేశ్వర స్వామి గుడి నందు అర్చన మరియు అభిషేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ ఆఫీసులో భారీ కేక్ కట్ చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు శివ తెలిపారు. అందరూ కూడా పసుపు చొక్కాను ధరించి ఈ కార్యక్రమాన్ని క్రమశిక్షణతో విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కడప జోనల్ సమావేశంలో పాల్గొన్న మండల టిడిపి నాయకులు

కడప నగరంలో టిడిపి అధినేత చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ సమావేశానికి చెన్నై కొత్తపల్లి మండల టిడిపి నాయకులు బుధవారం హాజరెయ్యారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు చంద్ర రాయుడు మాట్లాడుతూ. వచ్చే సాధారణ ఎన్నికల్లో రాప్తాడు నియోటకవర్గం లో అనుసరించాల్సిన వ్యూహంపై జోనల్ సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రెడ్డి ముత్యాలు, నందా, శేఖర్, కుల్లాయప్ప, రాజు, ఫణీద్ర, తదితరులు పాల్గొన్నారు.

జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



కేరళలోని కొట్టాయం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణ ప్రాజెక్టుకు కేంద్ర పౌర విమానయాన శాఖ సైట్ క్లియరెన్స్ లభించడాన్ని ప్రధాని స్వాగతించారు. ఇది ఆధ్యాత్మిక పర్యటకానికి శుభవార్త అని పేర్కొన్నారు.

- నరేంద్రమోదీ, భారత ప్రధానమంత్రి

# భద్రతా లోపమా? భారీ హిమపాతమా?

- పుల్వామాపై పుట్టెడు అనుమానాల్లో బాధిత కుటుంబాలు
- సత్యపాల్ మాలిక్ వ్యాఖ్యలతో సత్యం కోసం డిమాండ్

పుల్వామా దుర్ఘటన జరిగి నాలుగేళ్లు గడిచాయి. ఈ దుర్ఘటన సమయంలో జమ్ము-కశ్మీర్ గవర్నర్‌గా ఉన్న సత్యపాల్ మాలిక్ ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూ అనంతరం పశ్చిమ బెంగాల్‌కు చెందిన సీఆర్‌పీఎఫ్ కుటుంబాల్లో కలవరం మొదలైంది. ఇందులో రెండు కుటుంబాలు అసలు వాస్తవాన్ని తెలుసుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం కలిసి రావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ రెండు కుటుంబాల కు చెందిన ఇద్దరు జవాన్లు ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. సత్యపాల్ మాలిక్ ఇంటర్వ్యూ వారిలో ఆందోళనను పెం చింది. మరణాలకు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిందించినప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ తన నోరు మూయించారని. కాన్వాయ్‌ను రోడ్డు మార్గంలో ప్రయాణించేలా చేసిన విమానాలను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిరాకరించడాన్ని మాలిక్ తప్పుపట్టారు. కారు బాంబు దాడిలో తెహట్టా (నాడియా)కు చెందిన సుదీప్ బిస్వాస్, బౌరియా (హౌరా) బబ్లూ సంత్రా మరణించిన నాలుగేళ్ల తర్వాత ఆయా కుటుంబాల గాయాలను మళ్లీ తెరిచాయని చెప్పుకోవచ్చు. ఆ ఇద్దరితో పాటు మరో 38 మంది బాధిత కుటుంబాల హృదయాలు మానని గాయలతో విలవిల్లాడుతున్నాయి. సుదీప్‌కు అప్పుడు 28 ఏళ్ల వయస్సు. సీఆర్‌పీఎఫ్ 98 బెటాలియన్‌లో కానిస్టేబుల్. అతను 35 బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ బబ్లూ (40) సహా సహచరులతో కలిసి బస్సులో ప్రయాణిస్తున్నాడు. బబ్లూ పదవీ విరమణ చేసి 20 ఏళ్ల సర్వీసు పూర్తయిన తర్వాత ఇంటికి తిరిగి రావడానికి ముందు రోజులను లెక్కిస్తున్నాడు. 'అసలు ఏం జరిగిందో నాకు తెలియ'దని సుదీప్ తండ్రి రైతు సన్యాసి బిస్వాస్ (68) అన్నారు. "ఈ నాలుగేళ్లలో భద్రతా ఏర్పాట్లలో లోపాల గురించి చాలా విషయాలు విన్నాను. కానీ ఇప్పటి వరకు కచ్చితమైన కారనమేదీ బయటకు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అతని అనారోగ్యంతో ఉన్న భార్య మమత (63) టెహట్టాలోని హన్సుకురియా గ్రామంలో వారి కుమార్తె జుంపా, అల్లుడు సంపత్‌తో నివసిస్తున్నారు. సత్యం కోసం ఆ తల్లిదండ్రులు గత నాలుగేళ్లుగా ఎదురుచూస్తూనే ఉన్నారు. అయితే, ఆ నిజమేమిటో ఇక ఎప్పటికీ బయటకు వచ్చే అవకాశం లేదని సుదీప్ సోదరి గట్టిగా విశ్వసిస్తున్నారు. నాలుగేళ్లు గడిచినా జవాన్లకు విమానాల నిరాకరణపై కేంద్రం మౌనం వహిస్తోందని ఆమె అన్నారు. "కేంద్రం స్వచ్ఛంగా రావాలి. కానీ అలా తీసుకువచ్చే సామర్థ్యం మాకు లే'దని ఆమె అంటున్నారు. సుదీప్ తల్లిదండ్రులు ఇప్పుడు తమ కొడుకు మరణానికి చెల్లించిన 'ఆర్థిక పరిహారం'తో బతుకుతున్నారు. సంప్త (35) హార్డ్‌వేర్ దుకాణాన్ని నడుపుతూ తన వృద్ధ అత్తమామలను చూసుకుంటున్నాడు. పుల్వామా మృతుల బంధువులకు కేంద్రం ఎక్స్‌గ్రేషియాగా చెల్లించిన రూ. 35 లక్షలు కాకుండా, ఈ ప్రతి కుటుంబానికి



వివిధ కేంద్ర పథకాల కింద సుమారు రూ. 56 లక్షలు అదనంగా అందాయి. అయితే, డబ్బు ఇచ్చినంతమాత్రాన చేసిన తప్పు కొట్టుకుపోతుందా అని వారు కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నారు. సీటీఎస్ (ఎక్స్‌ట్రా ఆర్డినరీ పెన్షన్) రూల్స్, 1939 ప్రకారం డెత్-కమ్-గ్రాట్యుటీ, గ్రూప్ ఇన్సూరెన్స్, జనరల్ ప్రావిడెంట్ ఫండ్, లిబరలైజ్డ్ పెన్షనరీ అవార్డులు వంటి ఆమోదయోగ్యమైన సేవా ప్రయోజనాలను కూడా వారికి చెల్లించినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అప్పుడు పేర్కొంది. రెండు కుటుంబాలకు బెంగాల్ ప్రభుత్వం అదనంగా రూ.5 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించింది. బబ్లూ తల్లి బోనోమల సంత్రా (71) ఇప్పటికీ కుమారుడి మరణాన్ని తట్టుకునే స్థితిలో లేదు. భద్రతా లోపమే జవాన్లను చంపిందని గట్టిగా నమ్ముతున్న అతని భార్య మితా (36) మొదట మాట్లాడటానికి ఇష్టపడలేదు. 'అయినా, నేను నిజం తెలుసుకోవాలనుకుంటున్నాను. కానీ నిజం ఎప్పటికైనా బయటకు వస్తుందా?' అన్నది ఆమె వేసిన వేయి డాలర్ల ప్రశ్న. "ఒక పెద్ద భద్రతా లోపం సంభవించిందని నేను ఇప్పటికీ నమ్ముతున్నాను. భారీ హిమపాతం కారణంగా ట్రూప్ కదలిక నిలిపివేయబడిందనే మాట నాకు మిస్టరీగా మిగిలిపోయిం'దని ఆమె అంటున్నది.

## సాయిబాబా కేసులో బోంబే హైకోర్టు తీర్పు రద్దు

ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబాకు బుధవారం సుప్రీంకోర్టులో భారీ షాక్ తగిలింది. మావోయిస్టులతో ఆయనకు సంబంధాలున్నాయనే ఆరోపణలతో నమోదు చేసిన కేసులో ఆయన నిర్దోషని బోంబే హైకోర్టు చెప్పిన తీర్పును సర్వోన్నత న్యాయస్థానం రద్దు చేసింది. ఈ కేసు తాజాగా మళ్లీ విచారణ జరపాలని, విచారణను నాలుగు నెలల్లోగా పూర్తి చేయాలని ఆదేశించింది. మావోయిస్టులతో సంబంధాలున్నాయని నిర్ధరిస్తూ కింది కోర్టు సాయిబాబాకు యావజ్జీవ కారాగారశిక్ష విధించింది. బోంబే హైకోర్టు ఆయనను నిర్దోషిగా తీర్పు చెప్పింది. హైకోర్టు తీర్పును ఎన్ఐఏ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.

## రూ.11.04 కోట్ల కార్తీ చిదంబరం ఆస్తులు జప్తు

ఐఎన్ఎక్స్ మీడియా కేసులో కార్తీ చిదంబరం తదితరులకు చెందిన రూ.11.04 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసింది. ఐపిసి, అవినీతి నిరోధక చట్టం కింద వివిధ నేరాలకు సంబంధించి చిదంబరంపై సిబిఐ ఎఫ్ఐఆర్ దాఖలు చేసింది. ఈ కేసులో లాండరింగ్ చేసిన ఆదాయం రూ.65.88 కోట్లు చిదంబరం, అసోసియేట్‌ల నియంత్రణలో ఉన్న షెల్ కంపెనీల ద్వారా విదేశాలలో పెట్టుబడి పెట్టారు.

## 'గాలి'కి సుప్రీంలో ఎదురుగాలి



కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అక్రమ మైనింగ్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న గాలి జనార్ధన్ రెడ్డి బెయిల్ షరతులను సడలించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తనకు బళ్లారి వెళ్లేందుకు అవకాశం కల్పించాలని అందుకు అనుగుణంగా తన బెయిల్ నిబంధనలను సడలించాలని సుప్రీంకోర్టును గాలి జనార్ధన్ రెడ్డి ఆశ్రయించారు. ఆయన విజ్ఞప్తిని జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సుందరేష్‌తో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. బెయిల్ నిబంధనలు సడలించడం కుదరదని ధర్మాసనం తేల్చి చెప్పింది. ఎన్నికలు ముగిసిన తర్వాత మరోసారి కోర్టుకు వచ్చేందుకు అవకాశం ఇస్తూ పిటిషన్ వెనక్కి తీసుకునే వెసులుబాటు కల్పించాలని గాలి తరపు న్యాయవాది విజ్ఞాపన కూడా సుప్రీంకోర్టు తిరస్కరించింది. గాలి దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

## టీఎంసీ నేత ముకుల్ రాయ్ బీజేపిలోకి!

అందరి అంచనాలకు అనుగుణంగా ప్రముఖ టీఎంసీ నాయకుడు ముకుల్ రాయ్ మంగళవారం రాత్రి బీజేపీలో చేరారు. తాను బీజేపీ శాసనసభ్యుడిగానే ఉన్నానని, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలవాలనుకుంటున్నట్లు చెప్పారు. 'కొన్ని వ్యక్తిగత పని' కోసం సోమవారం రాత్రి న్యూఢిల్లీకి వెళ్లిన రాయ్ తప్పిపోయా రని ఆయన కుటుంబ సభ్యులు ఫిర్యాదుచేశారు. అయితే తాను ఢిల్లీలో ఉన్నానని ఆయన చెప్పడంతో ఆ ఫిర్యాదుకు విలువ లేకుండా పోయింది. 'నేను బిజెపి శాసనసభ్యుడిని. నేను బిజెపితో ఉండాలనుకుంటున్నాను. నేను ఇక్కడ ఉండటానికి పార్టీ ఏర్పాట్లు చేసింది. నేను అమిత్ షాను కలవాలనుకుంటున్నాను. జెపి నడ్డాతో మాట్లాడాలనుకుంటున్నాను" అని ఆయన ఒక బెంగాలీ న్యూస్ ఛానెల్‌తో చెప్పారు. 'కొంత కాలంగా నాకు ఆరోగ్యం బాగాలేదు కాబట్టి రాజకీయాలకు దూరంగా ఉన్నా. అయితే ప్రస్తుతం బాగానే ఉన్నాను. మళ్లీ రాజకీయాల్లో క్రియా శీలకంగా ఉంటాను" అని రాయ్ అన్నారు.

## ఎన్‌సీపీకి తాత్కాలిక ఉపశమనం

### అజిత్ పవార్ వెనకడుగు

మహారాష్ట్రలో మళ్లీ రాజకీయ సెగ మొదలైంది. ఎన్‌సీపీని చీల్చేందుకు బీజేపీ చేసిన యత్నం ప్రస్తుతానికి సస్పెన్స్‌లో పడడంతో ఎన్‌సీపీకి తాత్కాలిక ఉపశమనం కలిగినట్లయింది. ఎన్‌సీపీ నుంచి అజిత్ పవార్ దాదాపు 30 మంది ఎమ్మెల్యేలలో పార్టీని చీల్చనున్నారనే సమాచారం బయటకు పొక్కడంతో కాంగ్రెస్-ఎన్‌సిపి-ఉద్ధవ్ ఠాక్రే శివసేనల సంకీర్ణంపై పొంచి ఉన్న శాశ్వత ఫిరాయింపు ముప్పు నాయకులను మరోసారి గందరగోళానికి గురిచేసింది. అయితే మంగళవారం ఎటువంటి గాయం లేకుండా రాజకీయ తుఫాను వీచింది. మూడు పార్టీల అగ్రనేతలు వికార ఫిరాయింపుల ఎపిసోడ్‌తో దాదాపుగా రాజీపడగా, అజిత్ పవార్ తాను బీజేపీలో చేరబోనని బహిరంగంగా ప్రకటించారు. శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే రాబోయే రోజుల్లో రెండు రాజకీయ పేలుళ్లను ఆశిస్తున్నట్లు చెప్పడం ద్వారా ఊహాగానాలకు విశ్వసనీయత ఇవ్వడంతో ఉపశమనం లభించింది. ఒకటి ఢిల్లీలో, మరొకటి మహారాష్ట్రలో ఈ రాజకీయ పేలుళ్లుంటాయ ంటున్నారు. ఢిల్లీ పేలుడు



ఏక్‌నాథ్ షిండే గ్రూపు ఎమ్మె ల్యేలపై సుప్రీం కోర్టు అనర్హత వేటు వేయ డమేనని వ్యాఖ్యానిం చగా, ఆ తర్వాత జరిగిన పేలుడు మహా రాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణాని కి మద్దతుగా అజిత్ పవార్ చేసిన మరో ద్రోహం. మహారాష్ట్రలో ఉద్ధ వ్ ఠాక్రే ప్రభుత్వ పతనానికి దారి తీసిన ఫిరా యింపులపై సుప్రీంకోర్టులో విచారణ పూర్తయింది. తీర్పు కోసం వేచి చూస్తు న్నారు. అజిత్ పవార్ ఉద్దేశాలు తాజా అనుమానాలకు దారితీసింది. కొంత మంది ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్‌లో ఉన్నారని రాజకీయ వర్గాల్లో సందడి నెలకొంది. కేంద్ర ఏజెన్సీలు తన ఎమ్మెల్యే లపై ఒత్తిడి తెస్తాయనే భ యం శరద్ పవార్ వ్యక్తం చేసినట్లు ఠాకరే సహాయ కుడు సంజయ్ రౌత్ ధ్రువీ కరించారు. సేనతో చర్చలు జరపడానికి పవార్లపై ఆధారపడకుండా, రాహుల్ కీలక సహా యకుడు కె.సి. వేణుగోపాల్ ఠాక్రేను సందర్శించి కూటమి బలోపేతంపై సవివరంగా చర్చించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

అమెరికాలో 11 కాల్పుల ఘటనలకు సంబంధించి 17 మంది సిక్కులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆపరేషన్ బ్రోకెన్ స్వోర్డ్ పేరుతో 20కి పైగా ప్రాంతాల్లో జరిపిన సోదాల్లో మెషీన్ గన్, ఏకే-47లు సహా 42 తుపాకులను స్వాధీనం చేసుకున్నారు



# తాలిబన్లకు ఐరాస టాటా!

ఆఫ్ఘన్ నుంచి విరమణకు నిర్ణయం

మహిళా ప్రాతినిధ్యానికి తాలిబన్లు ససేమిరా

అందుకే ఈ కఠిన నిర్ణయం



కాబూల్ - స్థానిక మహిళలను ఐక్యరాజ్య సమితి కోసం పనిచేసేందుకు పాలక తాలిబన్లు అంగీకరించకపోతే ఆఫ్ఘనిస్తాన్ నుంచి వైదొలగేందుకు ఐరాస సంసిద్ధంగా ఉంది. ఆఫ్ఘనిస్తాన్‌లో కార్యకలాపాలను వచ్చే నెల నుంచి నిలిపివేసేందుకు ఐరాస నిర్ణయించిందని అధికారులు తెలిపారు. ఐరాస డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (యుఎన్‌డిపి) అధిపతి అచిమ్ ప్రకారం, ఐరాస అధికారులు ఈ నెలలో స్థానిక మహిళలను దాని కోసం పనిచేయకుండా నిరోధించే కఠినమైన శాసనానికి మినహాయింపులు ఇచ్చేలా తాలిబన్లను ఒప్పించేందుకు చేసిన అనేక ప్రయత్నాలు ఫలించకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఐరాస ఈ నిర్ణయం తీసుకుంది. ఆఫ్ఘన జనాభాలో మూడింట రెండు వంతులు లేదా 28 మిలియన్ల మందికి 2023లో మానవతా సహాయం అవసరమని అంచనా వేశారు. యుఎసన ప్రభుత్వం, ఇతర జి-7 సభ్యులు సహాయాన్ని తగ్గించుకుంటామని చెబుతుండడంతో ఐరాస నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. తాలిబాన్లు తమ ఆదేశాలను ఉపసంహరించుకునేందుకు నిరాకరించారు. డిసెంబరులో స్పష్టంగా తమ ఏకాంత నాయకుడు హిబతుల్లా అఖుంద్జాదా ఆదేశాల మేరకు ప్రకటించారు. స్థానికంగా నియమించిన సహాయ ఏజెన్సీ సిబ్బంది ఉద్యోగుల్లో మహిళలు దాదాపు మూడింట ఒక వంతున్నారు. ఏదైనా సహాయ తగ్గింపులకు అత్యంత హాని కలిగి ఉంటారు. ఈ శాసనం స్త్రీల విద్యను కూడా పరిమితం చేసింది. ఐరాస నియమించిన 3,300 మందిలో 2,700 మంది పురుషులు, 600 మంది మహిళలున్నారు. ఏప్రిల్ 12 నుంచి తాలిబన్ల ఆదేశాలతో తమ బాధ్యతలు నిర్వర్తించలేకపోతున్నారు. ఆఫ్ఘన్ మహిళలు ఇకపై పనికి రిపోర్ట్ చేయలేరని తాలిబన్లు చెప్పారు. కానీ వారు పని చేస్తూనే ఉన్నారు. వారికి జీతం ఇస్తున్నామని ఐరాస ప్రతినిధి స్టెఫాన్ డుజారిక్ చెప్పారు. 200 మంది మహిళలు సహా ఐరాసకు చెందిన 600 మంది అంతర్జాతీయ సిబ్బందిని తాలిబన్ల శాసనం ప్రభావితం చేయలేదు. వేరేమార్గం లేక ఈ విచారకర నిర్ణయం తీసుకున్నామని ఐరాస ప్రతినిధి ఒకరు చెప్పారు. ఆఫ్ఘాన్‌లో ఐరాస కుటుంబం ఉండదని ఊహించడానికే భయంగా ఉందని, మిలియన్ల మంది యువతులు, యువకులు, ఇతర కుటుంబ సభ్యులు తినడానికి తిండికూడా దొరకని హృదయ విదారక దృశ్యాలు తనను కలవరపెడుతున్నాయని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

## పర్యావరణ కార్యకర్తలపై కఠిన చర్యలకు నిరసన

బెర్లిన్- గ్లోబల్ వార్మింగ్‌ను అరికట్టడానికి జర్మనీ ప్రభుత్వాన్ని బలవంతం చేసే ప్రయత్నంలో బెర్లిన్‌లో మరిన్ని నిరసనలు చేస్తామని వాతావరణ కార్యకర్తలు చెప్పారు. గతేడాదిలో జర్మనీ అంతటా రోడ్లను పదేపదే బ్లాక్ చేసిన గ్రూప్ లాస్ట్ జనరేషన్ సభ్యులపై కోర్టులు కఠినమైన వైఖరిని తీసుకోవడంపై పర్యావరణ కార్యకర్తలు నిరసన తెలుపుతున్నారు. ఈ బృందం బెర్లిన్‌లో విలేకరులతో మాట్లాడుతూ, జిల్లాలో బహిరంగ నిరసనలు ప్రారంభించనున్నట్లు తెలిపింది. సోమవారం నుంచి సభ్యులు శాంతియుతంగా నగరాన్ని స్తంభింపజేస్తామని తెలిపారు. గత తరం జర్మనీ ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. రెండేళ్ల క్రితం సుప్రీం కోర్టు తీర్పును ఉటంకిస్తూ వాతావరణ మార్పుల భారం యువతరాలపై ఎక్కువగా పడుతోందని, అప్పటి ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్ నేతృత్వంలోని ప్రభుత్వం గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి దాని లక్ష్యాలను పెంచారని, అయితే కార్యకర్తలు ఈ చర్యలు పారిస్ వాతావరణ ఒప్పందానికి అనుగుణంగా లేవని పేర్కొన్నారు.

## పుతిన్ పర్యటనపై కైవ్‌లో ఆగ్రహం



కైవ్ - రష్యా-నియంత్రిత ఉక్రెయిన్‌లోని లుహాన్స్క్ ప్రాంతంలోని నేషనల్ గార్డ్ హెడ్‌క్వార్టర్స్‌ను మంగళవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సందర్శించారు. క్రెమ్లిన్ మంగళవారం నాడు అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్‌లోని రెండు ఫ్రంట్‌లైన్ ప్రాంతాలను సందర్శించారని, రష్యా నేరాల దృశ్యాల పర్యటనగా కైవ్‌ను బ్రాండ్ చేయమని డిమాండ్ చేశారు. మాస్కో ఈ పర్యటనను ఆక్రమిత ఉక్రెయిన్‌లో తన నియంత్రణకు గుర్తుగా చిత్రీకరించింది. అయితే రష్యా విస్తృతంగా ఖండించిన తర్వాత వాటిని క్లెయిమ్ చేసినప్పటికీ ఆ ప్రాంతాలను పూర్తిగా పట్టుకోలేదు.

## బ్రిటిష్ టూరిస్ట్ 90 నిమిషాల్లో 22 షాట్లు తీసి మృతి

2017లో పోలాండ్‌లోని క్రాకోవ్‌లోని స్ట్రిప్ క్లబ్‌లో 90 నిమిషాల్లో 22 షాట్లు ఇచ్చిన తర్వాత ఒక బ్రిటిష్ టూరిస్ట్ ఆల్కహాల్ పాయిజనింగ్‌తో మరణించాడు. అతను పానీయాలను తిరస్కరించడానికి ప్రయత్నించాడు. కానీ క్లబ్ సిబ్బంది బలవంతంగా ఒప్పించారు. రెండు డజన్ల శక్తిమంతమైన పెగ్గులు తీసుకున్న తర్వాత అతను కుప్పకూలి చనిపోయాడు. అతని మరణానికి సంబంధించి పోలిష్ పోలీసులు ఇటీవల 58 మందిపై అభియోగాలు మోపారు.

## విపక్ష రాజకీయ కార్యకలాపాలపై నిషేధం

ట్యునీషియా అధికారులు ప్రతిపక్ష ఎన్నాహ్దా ఇస్లామిస్ట్ పార్టీ కార్యాలయాల్లో సమావేశాలను నిషేధించారు. సాల్వేషన్ ఫ్రంట్ ప్రధాన ప్రతిపక్ష కూటమి ప్రధాన కార్యాలయాన్ని పోలీసులు మూసివేశారు. ఈ చర్య పార్టీని నిషేధించడానికి మార్గం సుగమం చేస్తుందని ఎన్నాహ్దా భయపడుతోంది. ఎన్నాహ్దా నాయకుడు, ప్రెసిడెంట్ కైస్ సయీద్, ముగ్గురు సీనియర్ అధికారులపై అత్యంత ప్రముఖ విమర్శకుడు రాచెద్ ఘన్నౌచిని పోలీసులు అదుపులోకి తీసుకున్న ఒక రోజు తర్వాత ఇది జరిగిందని పార్టీ తెలిపింది. మంగళవారం తెల్లవారుజామున, ఘన్నౌచి అరెస్టు అయిన కొన్ని గంటల తర్వాత పోలీసులు పార్టీ ప్రధాన కార్యాలయాలా సమయం పడుతుందని పార్టీ అధికారులు అభిప్రాయపడ్డారు.

## చికిత్స కోసం నేపాల్ అధ్యక్షుడు ఢిల్లీ ఎయిమ్స్‌కు!



ఖాట్మండు: - నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో బాధపడుతూ నెల రోజుల వ్యవధిలో రెండోసారి ఆసుపత్రిలో చేరారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌కు తరలించాలని నిర్ణయం తీసుకున్నారు. పాడెల్ (78) మంగళవారం ఇక్కడ టీయూ టీచింగ్ ఆసుపత్రిలో చేరారు. అతడికి ఛాతీలో ఇన్ఫెక్షన్ సోకిందని ప్రాథమిక విచారణలో తేలింది. ప్రెసిడెంట్ పాడెల్ న్యూ ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో చికిత్స పొందుతారని సహాయకుడు తెలిపారు.

## ఈ యేడు చైనా కంటే భారత్ జనాభా 3 మిలియన్లు అధికం



న్యూయార్క్ - ఈ ఏడాది మధ్యలో దాదాపు 3 మిలియన్ల మంది జనాభాతో చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ అవతరించిందని ఐక్యరాజ్యసమితి బుధవారం విడుదల చేసిన డేటా వెల్లడించింది. యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ (యుఎన్‌ఎఫ్‌పిఎ) స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్ట్, 2023 నుంచి జనాభా డేటా ప్రకారం భారతదేశ జనాభా 1,428.6 మిలియన్లు లేదా 1.4286 బిలియన్లు చైనా జనాభా 1.4257 బిలియన్లు. 340 మిలియన్ల జనాభాతో యునైటెడ్ స్టేట్స్ మూడో స్థానంలో ఉంది. ఈ డేటా 2023 ఫిబ్రవరి నాటికి అందుబాటులో ఉన్న సమాచారాన్ని ప్రతిబింబిస్తుందని నివేదిక పేర్కొంది. యుఎన్ నుంచి మునుపటి డేటాను ఉపయోగించి జనాభా నిపుణులు ఈ నెలలో భారతదేశం చైనాను దాటిపోతుందని అంచనా వేశారు. అయితే గ్లోబల్ బాడీ నుంచి వచ్చిన తాజా నివేదికలో మార్పు ఎప్పుడు జరుగుతుందనే తేదీని పేర్కొనలేదు. భారత్, చైనా నుంచి అందిన డేటా అనిశ్చితంగా ఉండడంతో తేదీని పేర్కొనడం సాధ్యం కాదని యుఎన్ జనాభా అధికారులు తెలిపారు. ప్రత్యేకించి భారతదేశం చివరి జనాభా గణన 2011లో నిర్వహించారు. 2021లో జరగాల్సిన తదుపరి గణన కరోనా మహమ్మారి కారణంగా ఆలస్యమైంది. 8.045 బిలియన్ల ప్రపంచ జనాభాలో భారతదేశం, చైనాలు మూడింట ఒక వంతు కంటే ఎక్కువ వాటా కలిగి ఉన్నప్పటికీ, రెండు ఆసియా దిగ్గజాల జనాభా పెరుగుదల మందగిస్తోంది. ఈ మందగమనం భారతదేశంలో కంటే చైనాలో చాలా వేగంగా ఉంది. గతేడాది చైనా జనాభా ఆరు దశాబ్దాల్లో మొదటిసారిగా పడిపోయింది. 2011 నుంచి భారతదేశ వార్షిక జనాభా పెరుగుదల సగటున 1.2 శాతంగా ఉంది.

# యువత

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఆన్‌లైన్ క్లాసులు, ప్రిపరేషన్ చేస్తుంటే తరచుగా కళ్లను నీటితో కడుక్కోవాలి. ఎక్కువ సేపు కళ్లను రుద్దడం మానుకోవాలి. అందుకు బదులుగా చల్లటి నీటితో కంటిని కడుక్కోండి.



న్యూ ట్రెండ్

## బాబీ పిన్‌తో జుట్టుకు కొత్తందాలు..



ఎప్పటికప్పుడు తలకట్టు తీరుని కొత్తగా కనిపించేలా చేయడానికి హెయిర్ యాక్సెసరీలెన్నెన్నో వచ్చాయి. అయితే పాతతరంలో అమ్మమ్మ, అమ్మలు... సన్నగా తల దువ్వినాసరే, జుట్టుని నొక్కి ఉంచడానికి వాడిన చెంప పిన్నులకు ఇప్పటికీ హవా తగ్గలేదంటే నమ్మండి. బాబీ పిన్నులుగా పిలిచే వీటిని ఈతరం అమ్మాయిలు హెయిర్ స్టైలింగ్‌కి సరికొత్తగా వాడేస్తున్నారు.

## చుక్కలాంటి అమ్మాయికి చక్కనైన అందాలు

ఏళ్లు గడిచినా వన్నె తరగని హవా పోల్కా డాట్‌లదే. జార్జెట్, షిఫాన్, బ్రాసో, క్రేప్... ఫ్యాబ్రిక్ ఏదైనా ఈ గుండ్రటి చుక్కలదే ట్రెండ్. నిన్నటి తరం మగువల మనసు దోచుకుని ఏళ్లు ఏలేసిన ఈ ఫ్యాషన్... తాజాగా ఈ తరం అమ్మాయిల్ని ఆకట్టుకోవడానికి ఆధునిక సొబగులద్దుకుని వచ్చేసింది. ముఖ్యంగా ఫ్యూజన్‌స్టైల్ డ్రెస్‌లూ, యాక్సెసరీలపై అందంగా అమరిపోయి అలరిస్తోంది. అందుకేనేమో యువత ఈ పోల్కా డాట్స్ దుస్తుల్ని 'రెట్రో ట్రెండ్' అంటూ ఎంచుకోవడానికి పోటీపడుతోంది. రబ్బరు బ్యాండ్‌ల నుంచి దుస్తుల వరకూ అదరగొట్టేస్తోన్న దీని సోయగం మీరూ చూసేయండి.



# చదువు

ఎన్ఐబీ-నోయిడాలో పోస్టుల ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వెబ్‌సైట్: https://www.nib.gov.in/career1.aspx

## సమయం చాలా విలువైనది



ఒక పనిని ఎప్పటిలోగా పూర్తిచేయాలో.. ఆ డెడ్‌లైన్ స్పష్టంగా రాసిపెట్టుకోవాలి. దాన్ని కంటికి కనిపించేలా అమర్చుకోవాలి. పేపరు మీద రాసుకుని గోడ మీదగానీ వైట్‌బోర్డ్ మీదగానీ అతికించుకోవచ్చు. లేదా ఫోన్‌లో రిమైండర్ పెట్టుకోవడం, కౌంట్‌డౌన్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవడం లాంటివి చేసినా.. చివరి నిమిషం వరకూ ఆగకుండా పనులు పూర్తిచేసుకోవచ్చు. సమయం ఉందిగా.. తర్వాత చూద్దాంలే అనుకోకుండా వెంటనే పని మొదలుపెట్టడం మంచిది. పూర్తిచేయాల్సిన పనికి సంబంధించి ఏమైనా సందేహాలుంటే వాటిని నివృత్తి చేసుకోవాలి. అసలు పని ఎలా ప్రారంభించాలనే విషయంలో ఒక అంచనాకు రావడమూ మంచిదే. గడువు సమయానికంటే ముందే మొదలుపెట్టడం వల్ల చేసిన దాన్ని సమీక్షించుకునే అవకాశం కలుగుతుంది. దాన్ని మెరుగుపరుచుకునే వీలూ ఉంటుంది. పని పూర్తిచేసే విషయంలో అధ్యాపకుల, సీనియర్ల మార్గదర్శకాలు అవసరమైనా తీసుకునే అవకాశం ఉంటుంది. అన్నిటికంటే ముఖ్యంగా విపరీతమైన ఒత్తిడికి గురి కాకుండా ఉండగలుగుతారు.

సమాచారం

## ఎన్ఐబీ-నోయిడాలో 59 పోస్టుల భర్తీకి దరఖాస్తులు

న్యూఢిల్లీలోని రాజధాని ఎంటర్‌ప్రైజెస్ నోయిడాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయోలాజికల్ (ఎన్ఐబీ)లో పని చేయటానికి ఒప్పంద ప్రాతిపదికన 59 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: అడ్మిన్, ఫైనాన్స్, ప్రొక్యూర్‌మెంట్, ఐటీ డివిజన్.
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో 1002/ డిప్లొమా (కంప్యూటర్ సైన్స్)/ గ్రాడ్యుయేషన్ (సైన్స్).
ఇంగ్లిష్/ హిందీ టైపింగ్ తప్పనిసరి.
అనుభవం: పోస్టును అనుసరించి 1-10 ఏళ్ల పని అనుభవం ఉండాలి.
వయసు: 30-65 ఏళ్లు ఉండాలి.
ఎంపిక: ఇంటర్వ్యూలో మెరిట్ ఆధారంగా.
దరఖాస్తు: అభ్యర్థులు ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
ఈమెయిల్: rajdhanienterprises2007@gmail.com/ rajdhanienterprises338@gmail.com
దరఖాస్తుకు చివరితేదీ: 24.04.2023

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఎన్టీఆర్ - కొరటాల శివ కలయికలో ఓ మాస్ యాక్షన్ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్న బాలీవుడ్ కథానాయకుడు సైఫ్ అలీఖాన్ సెట్లోకి అడుగుపెట్టిన ఫొటోలను చిత్రబృందం పంచుకుంది.





2

ప్రభాస్ - ప్రశాంత్ నీల్ కలయికలో తెరకెక్కుతున్న 'సలార్' చిత్రం రెండు భాగాలుగా రానుందని కన్నడ నటుడు దేవరాజ్ ధ్రువీకరించారు.



## సౌత్ ఇండస్ట్రీపై తాప్సీ వివాదాస్పద వ్యాఖ్యలు

తాప్సీ దక్షిణాది సినిమాలపై పలుమార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి సౌత్‌పై సంచలన కామెంట్స్ చేసి వార్తల్లో నిలిచింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తాప్సీ దక్షిణాది సినిమాల్లో నటించడం వల్ల తనకు గుర్తింపు రాలేదని చెప్పింది. నటిగా నిరూపించుకోవడానికి అవసరమైన పాత్రలు రాలేదని తెలిపింది. స్టార్ హీరోయిన్‌గా కొనసాగినప్పటికీ అక్కడ సంతృప్తి అనిపించిన క్యారెక్టర్స్ దొరకలేదని చెప్పింది. బాలీవుడ్‌లో నటించిన 'పింక్' తనకెంతో గుర్తింపు తెచ్చినట్లు తెలిపింది. ఆ సినిమా తర్వాత తన జీవితం మలుపు తిరిగిందని చెప్పింది. దీంతో మరోసారి ఈ వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. నెటిజన్లు తాప్సీని ట్రోల్ చేస్తున్నారు. 'టాలీవుడ్‌లో గుర్తింపు వచ్చింది కాబట్టే బాలీవుడ్‌లో అవకాశం వచ్చిందని' కామెంట్స్ చేస్తున్నారు.



## ఆదిపురుష్ సినిమాకు అరుదైన గౌరవం.. ఆ వేడుకలో ప్రదర్శన

ఓం రౌత్ దర్శకత్వం వహించిన 'ఆదిపురుష్' సినిమా విడుదలకు ముందే అరుదైన ఘనతను సాధించింది. సినీ రంగంలో ప్రతిష్టాత్మకంగా భావించే ట్రిబెకా ఫెస్టివల్‌లో ఆదిపురుష్ సినిమాను ప్రదర్శించబోతున్నారు. న్యూయార్క్‌లో జరిగే ఈ ప్రఖ్యాత కళల ఉత్సవంలో జూన్ 13న ఆదిపురుష్ సినిమా ప్రదర్శితం కాబోతుంది. ఇదే విషయాన్ని ఓరౌత్ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నాడు. ఇది గౌరవం, సంతోషానికి మించింది. ఆదిపురుష్ మూవీ జూన్ 13వ ట్రిబెకా ఫెస్టివల్‌లో ప్రదర్శితం కాబోతుంది. ఈ సినిమాను ఎంపిక చేసిన ట్రిబెకా జ్యూరి మెంబర్స్‌కు నా ధన్యవాదాలు. ఆ వేడుక కోసం ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నా అంటూ పోస్ట్ వేశాడు. ప్రస్తుతం ఇది తెగ వైరల్ అవుతుంది.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## ఇన్‌స్టాగ్రామ్‌లో కోహ్లిని అన్‌ఫాలో చేసిన దాదా

ఢిల్లీ క్యాపిటల్స్ డైరెక్టర్ సౌరభ్ గంగూలీ, రాయల్స్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ విరాట్ కోహ్లి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో విరాట్‌ని దాదా అన్‌ఫాలో చేశాడు. తాజాగా ఢిల్లీ, బెంగళూరు మధ్య ఐపీఎల్ మ్యాచ్‌లో కొరకొర చూసుకున్న వీళ్లిద్దరూ కనీసం కరచాలనం చేసుకోలేదు. ఈ సంఘటన జరిగిన మరుసటి రోజే గంగూలీని ఇన్‌స్టాలో కోహ్లి అన్‌ఫాలో చేయగా.. తాజాగా దాదా కూడా అదే పని చేశాడు. బీసీసీఐ అధ్యక్షుడిగా గంగూలీ ఉన్న సమయంలోనే టీమ్‌ఇండియా వన్డే కెప్టెన్‌గా విరాట్‌పై వేటు పడింది. అప్పటినుంచి వీళ్లిద్దరి మధ్య సత్సంబంధాలు లేవు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

పంజాబ్ X బెంగళూరు
మొహాలీ- మ.3.30

## డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ఆస్ట్రేలియా జట్టు ప్రకటన

# టీమిండియాకు సవాల్



క్రికెట్ ఆస్ట్రేలియా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో భారత్‌తో తలపడే జట్టును ప్రకటించింది. ఈ జట్టును చూస్తొంటే ఫైనల్ గెలవడానికి రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా చెమటోడ్చడం తప్పకపోవచ్చు. 2021లో సౌథాంప్టన్‌లో జరిగిన లో-స్కోర్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఘోరంగా ఓడిపోయింది టీమిండియా. టెస్టుల్లో నిలకడగా రాణించిన టీమిండియా ఈ దఫా కూడా ఫైనల్స్‌కు చేరి అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకోనుంది. ఈ రెండింట్లో ఏ జట్టు గెలిచినా- డబ్ల్యూటీసీ టైటిల్‌ను సాధించిన మొదటి జట్టవుతుంది. వచ్చే జూన్ 7వ తేదీ నుంది 11వ తేదీ వరకు డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. లండన్‌లోని ఓవల్ స్టేడియం ఈ హైఓల్టేజ్ మ్యాచ్‌కు ఆతిథ్యాన్ని ఇవ్వనుంది. వన్డే, టీ20 స్పెషలిస్టులతో టెస్ట్ టీమ్‌ను రెడీ చేసింది ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డ్. కెప్టెన్‌గా కమ్మిన్స్, వైస్ కెప్టెన్‌గా స్మిత్ జట్టుకు నాయకత్వాన్ని వహించనున్నారు. ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్‌ను మళ్లీ టెస్ట్ ఫార్మట్ క్రికెట్‌లో చోటు కల్పించింది. నాలుగు సంవత్సరాల తరువాత మొదటిసారిగా టెస్ట్ క్రికెట్ ఆడబోతోన్నాడు మార్ష్. ఈ జట్టులో- స్కాట్ బోలాండ్, అలెక్స్ క్యారీ, కామెరాన్ గ్రీన్, మార్కస్ హ్యారీస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రవిస్ హెడ్, జోష్ ఇంగ్లీస్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లాంబుషెన్, నాథన్ లియాన్, మిచెల్ మార్ష్ టాడ్ మర్ఫీ, మాథ్యూ రెన్‌షా, స్టీవెన్ స్మిత్ (వైస్ కెప్టెన్), మిచెల్ స్టార్క్, డేవిడ్ వార్నర్‌కు చోటు కల్పించింది. వీరిలో చాలామంది ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచ్‌లను ఆడుతున్నారు.

# ఇచ్చిన వాగ్దానాలు ప్రభుత్వాలు అమలు చేయాలి

## ముస్లిం సోదరులకు రావుల చంద్రశేఖర్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు



ఇది ఎన్నికల సంవత్సరం అని ఎప్పటికైనా ఇచ్చిన వాగ్దానాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరచాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల.చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. తన స్వగృహములో విలేకర్లతో మాట్లాడుతూ విభజన చట్టములో ఇచ్చిన వాగ్దానాలు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ,కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,ట్రైబల్ యూనివర్సిటీ మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చాలని అన్నారు. ఈ దేశ సంపద కొందరి చేతులలో కేంద్రీకృతం కాకుండా సామాన్యునికి ఆదేవిధంగా ప్రభుత్వాల చర్యలు ఉండాలని అన్నారు. పరిస్థితులకు అనుకూలంగా రాజకీయ నిర్ణయం ఉంటుంది. పదిరోజులలో నియోజకవర్గములో క్రియాశీలక, నిర్మాణాత్మకంగా తెలుగుదేశం పార్టీ అడుగులు వేస్తోంది అని అన్నారు. సమయానుకు లంగా, వ్యూహాత్మకంగా చురుకుగా నియోజకవర్గంలో పర్యటిస్తానని అన్నారు.ఈ రోజు 13 మసీదులలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో నందిమల్ల అశోక్, వెంకటయ్య యాదవ్, అచుతారామారావు, రవి, దస్తగిరి, ఫజల్, నందిమల్ల రమేష్, ఎం.డి.గౌస్, ఖాదర్, వహీద్, కొత్తగొల్ల.శంకర్, అనిల్ పాల్గొన్నారు.



## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

కడ్తల్ మండలంలో ఎక్వాయిపల్లి ముద్విన్ సరికొండ గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ  కల్వకుర్తి నియోజకవర్గ కో ఆర్డినేటర్ అండేకార్ యాదిలాల్, ఎక్వాయిపల్లి గ్రామ సీనియర్ నాయకులు, పాండు, జంగయ్య, వీరయ్య, సత్యం, జంగయ్య, రహీమ్, శివ  ప్రేమ్, శ్రీనాథ్, మహేంద్రర్, ముద్విన్ గ్రామంలో సీనియర్ నాయకులు శేఖర్, రజాక్ కృష్ణ ముత్యాలు శేఖర్, ఎస్ వెంకన్న, సరికొండ గ్రామంలో సీనియర్ నాయకులు ఈశ్వర్ , వెంకట్ రామకృష్ణ, అనిల్, గోపాల్, శ్రీశైలం రామకృష్ణ, నర్సింహా, వెంకట్, మాడుగుల మండలంలో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మండల నాయకులు యాదగిరి రాములు, కే రాములు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు.



హైదరాబాద్ పార్లమెంటు పరిధిలోని కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో  బుధవారం సాయంత్రం అసెంబ్లీ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ బండారి వెంకటేష్ ఆధ్వర్యంలో టీడిపి తరపున స్థానిక ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మత పెద్దలతో పాటు టీడిపి నాయకులు అనూప్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



హత్నూర గ్రామం లో నీరుడి బాలమ్మ అనారోగ్యం తో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్నా టీడీపీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి హన్మంత్ వెంకటరమణ ముదిరాజ్ వారి కుమారుడు యాదగిరిని కలిసి పరామర్శించటం జరిగింది. వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయటం జరిగింది.



తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేటర్ కళ్యాడపు ఆగయ్య అధ్వర్యంలో 8, 10వ.డివిజన్‌లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్యనాయకులు, సందబోయిన రాజేశం, ఇట్ట మల్లేశం, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విలక్షణ రాజకీయవేత్త చంద్రబాబు: ఎమ్మెల్సీ చిరంజీవిరావు



నవ్యాంధ్ర రథసారథి, విజనరీ వారధి, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దేశ, రాష్ట్ర రాజకీయాలలో చెరగని ముద్రవేశారు. 1995లో తెలుగుదేశం పార్టీ ఆగష్టు సంక్షోభాన్ని సమర్ధవంతంగా ఎదిరించి పార్టీ, పాలనా పగ్గాలు చేపట్టి పాలనలో సరికొత్త అధ్యాయానికి తెరతీశారు. ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న దేశానికి మన మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణలు ఏ విధంగా ఆర్థిక పుష్టిని కలిగించాయో, ఆంధ్రదేశానికి చంద్రబాబు సంస్కరణలు కూడా ఎంతో ఆర్థిక స్థిరత్వాన్ని కల్గించాయి. రాష్ట్రం విద్యుత్ సంక్షోభంలో కూరుకుపోయినపుడు హితేన్‌భయ్యా కమిటీని వేసి విద్యుత్ రంగాన్ని లాభాల బాటలో నడిపించారు . కరువుతో అల్లాడుతున్న రాయలసీమకు రెయిన్‌గన్ టెక్నాలజీతో పంట సిరులు అందించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా తక్కువ నీటి వనరులతో ఎక్కువ పంట భూములను సాగులోకి తెచ్చారు. "రైతు బజార్" వ్యవస్థకు రూపశిల్పిగా దేశానికీ ఆదర్శంగా నిలిచారు. "జన్మభూమి" పథకం ద్వారా ఎంతో మంది ఔత్సాహికులను అభివృద్ధిలో భాగస్వాములను చేశారు. ఐ.టి రంగం ప్రాధాన్యత గుర్తించి బెంగుళూరుకు పోటీగా హైదరాబాద్ లో హైటెక్ సిటీ రూపకల్పన చేశారు. ఆనాటి మైక్రోసాఫ్ట్ దిగ్గజం బిల్ గేట్స్‌ను హైదరాబాదు రప్పించి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజేమ్ దేశంలోనే కాదు. విశ్వవ్యాప్తంగా ఒక గుర్తింపు తీసుకువచ్చిన దార్శనికుడు చంద్రబాబు నాయుడు. దేశంలో విజన్ ఉన్న నాయకులలో మొదటి తరగతికి చెందుతారు. విద్య ప్రాధాన్యతను గుర్తించి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఎ.పి. ఐ.సి. స్టడీ సర్కిల్స్‌ని బలోపేతం చేశారు . ఆ ఎన్.టి.ఆర్ విదేశీ విద్య ద్వారా పేదవారెందరికో ఉన్నత అవకాశాలు కల్పించారు. భారతరత్న ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ వంటి వారిని దేశాధ్యక్షుని  చేయడంలో చంద్రబాబుగారు కీలకపాత్రనే పోషించారు. "నీరు - చెట్టు" పథకం ద్వారా భూగర్భ జలాలను అభివృద్ధి చేశారు. 2014లో  విశాఖను హుద్ హుద్ తుఫాన్ అతలాకుతలం చేసినపుడు ముఖ్యమంత్రి స్థాయి ఉండికూడా విశాఖను సందర్శించి యుద్ధప్రాతిపదికన వ్యవస్థలనన్నీ అందుబాటులోకి తెచ్చారు. దేశంలోనే తొలి అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టును భోగాపురంలో నెలకొల్పారు. సాగునీటి రంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టి తనదైన ముద్రవేశారు. విశాఖ అంటే ప్రత్యేక శ్రద్ధ కనపరచే చంద్రబాబు నాయుడు మొన్న జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల  ఎమ్. ఎల్.సి. ఎన్నికల్లో చివరి నిముషంలో పాత అభ్యర్థిని మార్చి వికసించిన విద్యా కుసుమం డాక్టర్ వేపాడు చిరంజీవి రావును తెరమీదికి తెచ్చారు. అధికార పక్షం వందల కోట్లు ఖర్చు పెట్టినా సామాన్యుడైన చిరంజీవికే ఉత్తరాంధ్ర పట్టభద్రలోకం జేజేలు పలికింది. చంద్రబాబు వ్యూహం ముందు డజను సంఖ్యలో మంత్రులు, ఎంపీలు, ఎమెల్సీలు, అధికారగణం చిత్తయింది. దటీజ్ చంద్రబాబు

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com